సంపుటం 11 సంచిక 303

గోలకొండపత్రిక

సా॥ వితము 1928 రిజిష్టరు నం H 45

హైదరాబాద్ 3-10-1958 శుక్రవారం

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ

4 పేజీలు 7 నయాపైసలు

ఎడతెగనివర్షాలకు 1500 యిండ్లు ధ్వంసం

లూధియానా, అక్టోబర్ 2

వారంరోజులుగా కురుస్తున్న ఎడతెగని వర్షాలకు లూధియానా జిల్లాలో సుమారు 1500 యిండ్లు కూలిపోయినవనీ సుమారు 40,000 మంది నిరాశ్రయులైనారనీ యిక్కడికి చేరిన సమాచారం తెలియజేస్తున్నది. సుమారు 150 చదరపు మైళ్ళ ప్రదేశం నీటమునిగిపోయింది. అప్రాంతాల బాధితుల నివాసానికి పాఠశాల భవనాలు ఏర్పాటుచేయబడ్డాయి. అలివార్ కట్టతెగి జగ్రాన్ పట్టణంసగం మునిగిపోయింది. మునిసిపల్ కార్యాలయాలు. గ్రెయిన్ బజారు మూడడుగుల లోతున ఉన్నవి. సుమారు 24 గ్రామాలలో నీరు ప్రవహిస్తున్నదని అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది.

పాకిస్తాన్‌కు మరో ఏడుగురు మంత్రులు

కరాచీ, అక్టోబర్ 2. పాకిస్తాన్ ప్రభుత్వానికి మరో ముగ్గురు మంత్రులు, నలుగురు స్టేట్‌మంత్రులనే ప్రెసిడెంట్ ఇస్కందర్ మిర్జా నేటి పాయింత్రం ప్రమాణస్వీకారం చేయించారు. అందులో ఐదుగురు అవామీలీగ్ ప్రతినిధులు, మిగిలినవారిలో ఒకరు పాకిస్తాన్ కాంగ్రెసుకు, రెండవవారు రిపబ్లిక్ పార్టీకి చెందినవారు నూన్ మంత్రివర్గంలో పోర్టుఫోలియోలు మార్పుకు గురికాగలవని రాజకీయ వర్గాలు భావిస్తున్నవి. ఆర్థిక, విదేశాంగ వ్యవహారాలశాఖలు ప్రస్తుత మంత్రుల మండి మరొకరికి మారగలవట.

గాంధీజీ బోధనల్ని అనుసరిస్తే ప్రపంచంలో శాశ్వత శాంతి

చైనా యుద్ధాన్ని విరమించడం ముఖ్యం

విశ్వాసంతో సమాలోచనలు కొన సాగించడానికి ఐక్ షరతు

వాషింగ్టన్, అక్టో 2

క్విమోయ్ ప్రాంతంలో యుద్ధవిరమణను కమ్యూనిస్టు చైనా అనుసరిస్తే గట్టి విశ్వాసంతో చైనాతో సమాలోచనలు నడిపేందుకు అవకాశం ఉంటుందని అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ నిన్న నొకప్రకటన చేశాడు.

ప్రస్తుతానికి తాను చెప్పగలిగింది మాత్రమేనని నిన్న విలేఖరుల గోష్ఠిలో ఐసెన్‌హోవర్ అన్నాడు.

తీరదీవులను నిస్సైన్యీకరించటంవల్ల ఏదో పరిష్కారం లభిస్తుందన్న అంశాన్ని ఆయన అంగీకరించలేదు.

క్విమోయ్ మట్సూ దీవుల్లో భారీ ఎత్తున సైన్యాన్ని సమీకరించిన కొమింగ్‌టాంగ్ ప్రభుత్వపు తెలివితేటల్ని ప్రశ్నిస్తూ మొన్న స్టేట్ సెక్రటరీ జాన్ ఫాస్టర్ డల్లెస్ ఒక ప్రకటన చేసి ఉన్నాడు దానిపై విలేఖరులు ఐక్ అభిప్రాయాన్ని అడుగగా ఆయన పై జవాబులుఇచ్చాడు. పైగా శాంతియుత పరిష్కారానికి అమెరికా ఇతరులతో సమాలోచించని ప్రతిపాదన అంటూ ఏమీ లేదనికూడా తీరదీవుల నిస్సైన్యీకరణను గురించి ప్రస్తావిస్తూ అన్నాడు.

అంతర్జాతీయ సహకార వాతావరణంలో బలప్రయోగం ఒకచోట సంభవిస్తే దానికి భయపడి వెనుకంజవేయకుండా నిలువాలన్నదే ప్రధానంగా కనిపిస్తున్నదిగాని తిరిగి బలప్రయోగానికి దిగాలన్న ఉద్దేశం ఉన్నట్లులేదని ఐకు అభిప్రాయం వెల్లడించాడు.

క్యుమింగ్ టాంగ్ దళాలను క్విమోయ్ మట్సుల్లో సమీకరించడం మంచిదికాదనీ ఐసెన్‌హోవర్ కూడా నిన్నటి విలేఖరులగోష్ఠిలో తన సైనిక జీవితంలోని అనుభవం ఆధారంగా చెల్లించాడు. మిత్రరాజ్యాలతో కూడా కొన్ని విషయాల్లో అమెరికాకు అభిప్రాయ భేదాలున్నాయని అతడు ప్రస్తావించాడు.

పాకిస్తాన్ జలసంధి ప్రాంతసమస్య విషయమై ఒకరిని సంతోషపెట్టాలన్న పద్ధతివల్ల లాభంలేదని తనపూర్వ అభిప్రాయాన్ని ఐక్ పునరుద్ఘాటించాడు.

ఐక్యరాజ్యసమితిలో చైనా ప్రవేశానికి అవకాశం ఎప్పటికయినా ఉందా అన్నప్రశ్నకు ఐసెన్‌హోవర్ ఖచ్చితంగా సమాధానమివ్వలేదు గాని ఇంకా చైనా దురాక్రమణ దారుగా పరిగణింప బడుతున్నదన్నాడు.

లెబనాన్ పరిశీలకులజట్టు నాల్గో నివేదిక

విదేశీజోక్యం ఉన్నట్లు తేలడం లేదని తిరుగా వివరణ

ఐక్యరాజ్యసమితి, అక్టో 2

లెబనాన్‌లోఉన్న ఐక్యరాజ్యసమితి పరిశీలకులజట్టు భద్రతా సంఘానికి నిన్న తన నాల్గవ నివేదికను సమర్పించింది.

లెబనాన్‌లోనికి అక్రమంగా ఇతర దేశాలనుండి ఎవరుగాని వచ్చి అక్రమ చర్యల్లో పాల్గొంటున్నారన్న ఆరోపణను ధృవపరిచేఅంశాలేవీ కావరాలేదని యీ నివేదికలోకూడ స్పష్టం చేయబడింది. ఒకవేళ విదేశీయులు రావడం సంభవిస్తున్నప్పటికీ అది గమనార్హంగా లేదని కూడ నివేదికలో పేర్కొనబడింది.

లెబనాన్‌లో ప్రస్తుతం పనిచేస్తున్న యునో పరిశీలకుల జట్టును అక్టోబరు ఆఖరుకు 900 కు పెంచుతారని తెలుస్తున్నది. ఇప్పుడిజట్టులో 800 మంది ఉన్నారు.

సర్వోదయోద్యమంలో విద్యార్థులు, మహిళల ప్రాధాన్యం

కరీంనగర్ సభలలో ప్రసంగాలు

కరీంనగరం, అక్టో 2

గత మాసంలో కరీంనగరంలో జిల్లా భూదాన కార్యకర్తలు పౌరులపక్షమున విద్యార్థుల సప్తాహం జరుపబడినది.

మిడిల్‌స్కూల్, మిడిల్ కమ్ హైస్కూల్, బహుళార్థ సాధకోన్నత పాఠశాల, కేంద్ర ప్రాథమిక పాఠశాల, కారుఖానానగర్ ప్రాథమిక పాఠశాల, ధన్గర్‌వాడీ ప్రాథమిక పాఠశాల, మిషన్ హైస్కూల్‌లలో వక్తృత్వ పోటీలు జరుపబడెను పోటీలలో నెగ్గినవారికి బహుమతులు పంచబడెను.

సెప్టెంబరు 17వ తేదీనాడు ప్రభుత్వ మాధ్యమిక పాఠశాలలో శ్రీ జి.ఆర్. నర్సయ్య (ప్రధానోపాధ్యాయులు) అధ్యక్షతన సభ జరిగింది. శ్రీ ఒజ్జెల సాంబశివశర్మ భూదానయజ్ఞ గురించి తాను రచించిన గేయములను పాడినారు. జిల్లా భూదాన కార్యకర్త శ్రీ బి. వెంకటరామారావు వినోబా జీవిత చరిత్రను వివరిస్తూ భూదాన గ్రామదాన ఉద్యమాలనుగూర్చి ఉపన్యసించినారు.

పగలు మాధ్యమికోన్నత పాఠశాలలో శ్రీ జి-ఆర్ నర్సయ్య అధ్యక్షతన శ్రీ బి వెంకటరామారావు ఉపన్యసించినారు. శ్రీ నర్సయ్య కొన్ని వాక్యములు భూదానం గురించిచెప్పిన తర్వాత శ్రీ ప్రభాకర్ (విద్యార్థి సంఘ కార్యదర్శి) గారి కృతజ్ఞతలతో సభ సమాప్తమయింది.

అదేనాడు సాయంత్రం బేసిక్ ట్రేనింగ్ పాఠశాలలో శ్రీ పి. వెంకటభూమారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశములో శ్రీ బి.వెంకటరామారావు మాట్లాడుతూఉపాధ్యాయవిద్యార్థులందరుసర్వోదయ పాత్ర కార్యక్రమములోపాల్గొనాలన్నారు.

22 వ తేదీనాడు సాయంత్రము విద్యార్థులుఊరేగింపు తీశారు. ప్రభుత్వ బహుళార్థ సాధకోన్నత పాఠశాలలో శ్రీ జె. తుక్కారావు వకీలు అధ్యక్షమున జరిగిన సభను మంత్రి శ్రీ డి సంజీవయ్య (కార్మిక, స్థానిక పరిపాలనామంత్రి వరేణ్యులు) ప్రారంభించినారు. ప్రారంభోపన్యాసముచేస్తూ ఆయన విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలన్నారు భూదాన గ్రామదాన సంపత్తిదాన ఉద్యమాలలోప్రత్యేకంగా సర్వోదయపాత్రలను ఇంటింట నెలకొలుపుటలో విద్యార్థులు తోడ్పడాలన్నారు భూస్వాములు మంచి భూములను దానమివ్వాలన్నారు. తర్వాత సర్వోదయ పాత్రకు వారు ప్రారంభోత్సవం జరిపినారు.

తదనంతరం శ్రీ అంజయ్య (ప్రధానోపాధ్యాయులు) బహుళార్థ

[నాలుగవపేజి చూడుడు]

ప్రధాని నెహ్రూ తిరిగి రాక

భూటాన్ పర్యటన బాగున్నదని వివరణ

న్యూఢిల్లీ, అక్టో 2

భూటాన్ పర్యటనను ముగించుకొని ప్రధానినెహ్రూ నేడు ఢిల్లీకి తిరిగివచ్చారు.

పాలంవిమానాశ్రయంలో ఉపరాష్ట్రపతి కేంద్రమంత్రులు తదితర ప్రముఖులు ఘనమైనస్వాగతమిచ్చారు ఆయన చాల ఉత్సాహంగా కనిపించారు.

మూడు వారాలపాటు పర్యటనలో గడిపిన శ్రీ నెహ్రూ తాను చాల వేడుకగా ఆ సమయాన్ని గడిపానన్నారు. భూటాన్‌ప్రజలు న్యాయదృష్టి, ధైర్యసాహసాలు కలవారని ఆయనన్నారు తన పర్యటన బాగున్నదన్నారు.

ఫార్మోజా సమస్యపై మీనన్-లాడ్జి చర్చలు

న్యూయార్క్, అక్టో 2

భారత రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడు సమితిలోని శాశ్వత ప్రతినిధి హెన్రీకాబట్ లాడ్జిని కలిసి ఒక గంటసేపు ఫార్మోజా సమస్యపై చర్చలు జరిపారు. వాస్తవానికి చర్చలు జయప్రదమై ఉద్రిక్తత తగ్గగలదని ఆశాభావాన్ని వారు వెలిబుచ్చారు.

నెలకొనగలదని టోక్యోలో రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్

ఆయన సందేశం ఇండియాకేగాక మొత్తం ప్రపంచానికి ఉద్దేశించబడిందని వివరణ

శాంతి సాధనకు ఇండియా కృషిపట్ల శ్రీ కిషి ప్రశంస

టోక్యో, అక్టోబర్ 2

రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ నేడిక్కడి మెట్రో పోలిటన్ క్లబ్‌లో జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ గాంధీజీ సందేశం ఒక భారత దేశానికేగాక మొత్తం ప్రపంచానికి ఉద్దేశించ బడిందన్నారు. నేటి ప్రపంచ సమస్యలకు గాంధీజీ జీవిత సందేశం పరిష్కారాన్ని కల్గిస్తుందని ఆయన ఉద్ఘాటించారు.

"అహింస" దృక్పథంతో ప్రజలు వ్యవహరించకుంటే ప్రపంచంలో పెద్దఎత్తున ఆయుధ యుద్ధం సంభవిస్తుందని గాంధీజీ పదేపదే చెప్పిన మాట యిప్పుడు వాస్తవంగా కనిపిస్తున్నది.

గాంధీజీ ఆదర్శాలను, బోధనలను అనుసరించడం వలన ప్రపంచంలో శాశ్వత శాంతి నెలకొనగలదని రాష్ట్రపతి అన్నారు.

డా॥ రాజేంద్రప్రసాద్ శ్రీటోక్యో, ఓపాకోలలోని చారిత్రక ప్రదేశాలలో మూడురోజుల పాటు పర్యటించి నేడు ప్రత్యేక రైలులో టోక్యోకు తిరిగి వచ్చారు. అ వెంటనే ఆయన కారులో జపాన్ చక్రవర్తి భవనానికి వెళ్ళారు

జపాన్ బహిరంగ సభలో ప్రసంగించడానికి రాష్ట్రపతి రాగానే అక్కడ నేరివ సుమారు 20వేల మంది ప్రజలు హర్షధ్వానాలు చేస్తూ స్వాగత మిచ్చారు టోక్యో గవర్నర్ స్వాగతమిచ్చారు.

జపాన్ ప్రధాని కిషి ప్రసంగిస్తూ ప్రపంచ శాంతి సాధనకు భారత దేశం చేస్తున్నకృషిని అభినందించారు శాంతి సంస్థాపన విషయమై భారత దేశం వహిస్తున్న పాత్రను ప్రపంచ మంతా హర్షిస్తున్నదని ఆయన వన్నారు.

తిరిగి రష్యాచే అణ్వస్త్ర ప్రయోగాలు

వాషింగ్టన్, అక్టో 2

అణ్వస్త్ర ప్రయోగాలను తాను విరమిస్తున్నానని ప్రకటించి ఉన్న రష్యా ఆ ప్రకటనకు వైదొలిగి తిరిగి రెండు అణ్వస్త్రాలను ప్రయోగించిందని రెండు దినాల క్రితం అమెరికా శాస్త్రజ్ఞులు ప్రకటించారు.

బ్రిటన్, అమెరికాలు తమ అణ్వస్త్ర ప్రయోగాలను విరమించని పక్షంలో రష్యా తిరిగి తన ప్రయోగాలు ప్రారంభించాల్సి ఉంటుందని ఆ మధ్య రష్యా ప్రధాని నికిటా క్రుశ్చేవ్ ప్రకటించిన విషయం ఘాతకు తెలిసినదే.

గ్రామ సంస్థలకు రాజకీయాలనుండి విముక్తి

కల్గిస్తేనే అక్కడ మంచిపని జరుగుతుందని శ్రీమన్నారాయణ

ముసోరి, అక్టో 2

పంచాయతీలు, సహకార సంస్థలు మున్నగు గ్రామసంస్థల్ని పార్టీ రాజకీయాలనుండి దూరంచేయడం అవసరమని కేడిక్కడ కమ్యూనిటీ అభివృద్ధి కోర్సులో ప్రసంగిస్తూ ప్లానింగ్ కమీషన్ సభ్యుడు శ్రీమన్నారాయణ అన్నారు.

ప్రస్తుత పార్టీల విధానం వెనుకబడిన దేశాల సాంఘిక, ఆర్థికాభ్యున్నతికి దోహదం చేస్తుందాఅనే అంశాన్ని బాగా పరిశీలించాలని ఆయన వన్నారు.

అయితే నియంతృత్వం కావాలని తాను అనడంలేదనీ, అయితే గ్రామ సంస్థల్ని యీ రాజకీయాల నుండి దూరంచేస్తేనే అక్కడ మంచిపని జరుగుతుందనీ ఆయనన్నారు.

క్షయవ్యాధి నిరోధానికి నిరంతరకృషి జరగాలి

టి. బి. బిళ్ళల అమ్మకంఉద్యమాన్ని ప్రారంభిస్తూ గవర్నర్ సచార్ ఉద్బోధ

[మాస్టాఫ్ విలేఖరి] హైదరాబాద్, అక్టోబర్ 2

క్షయవ్యాధి నిరోధానికి నిరంతర కృషి జరగాలని నేడిక్కడ టి. బి. బిళ్ళల అమ్మకం ఉద్యమానికి ప్రారంభోత్సవంచేస్తూ ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమసేన్‌సచార్ ఉద్బోధించారు.

ఈఉద్యమాన్ని ప్రజోద్యమంగా నిర్వహించడం అవసరమని ఆయనన్నారు.

ఈవిషయమై ఒక ప్రభుత్వమేఅంత పనినీచేయలేదనీ ప్రజలుకూడా యీ ఉద్యమం జయప్రదంకావడానికి శక్తి కొలదీ కృషిచేసి వేలాది బాధితులకు సహాయపడాలనిఆయనవిజ్ఞప్తిచేశారు.

ఆంధ్రప్రదేశ్‌లో యీ విషయమై టి.బి. ఆపరేషన్ చేస్తున్నకృషిని శ్లాఘిస్తూ మానవ బాధల్ని నివారించడానికి అంకితంచేసుకోవడం కంటె జాతిపితకు బహుమతుల అర్పించలేమన్నారు. మానవతా దృష్టితో నడిచే యీఉద్యమ విజయానికి ప్రజలంతా పరిపూర్ణ సహకారాన్ని వ్యాపింపజేయవలసిన విజ్ఞప్తిచేశారు.

సుల్తాన్‌బజార్ భారత వైద్య పరిషత్‌లో జరిగిన యీప్రారంభోత్సవ సభకు అధ్యక్షతవహించినశాసన మండలి అధ్యక్షుడు శ్రీ మాడపాటి హనుమంతరావు ఉర్దూలో మాట్లాడుతూ యీఉద్యమం మానవసేవకు అంకితమైనదనీ, అంతా దీనికి తోడ్పడాలనీ అన్నారు.

ప్రజారోగ్యశాఖ డైరెక్టర్ డా॥ సి. ఆర్. నాయుడు క్షయవ్యాధి నివారణకు టి. బి సంఘం యింతవరకూ చేసిన కృషిని సమీక్షించి మలేరియా తరువాత క్షయవలనే ఎక్కువమంది మరణిస్తున్నారని చెప్పారు. పటా భారతదేశంలో 25 లక్షలమంతికి యీ వ్యాధి సోకి 5 లక్షల మంది చనిపోతున్నారని ఆయనన్నారు. వ్యాధి వచ్చినవారిని వేరుచేయడం, జీవనస్థాయి అభివృద్ధి ముందు జాగ్రత్తలతో వ్యాధిని నిరోధించ వచ్చునన్నారు. టి. బి. బిళ్ళల అమ్మకం వలన రు. 5 లక్షలు వచ్చివన్నారు.

హైదరాబాద్ మేయర్ శ్రీ కృష్ణస్వామి ముదిరాజ్ ఉర్దూలో ప్రసంగిస్తూ యీ వ్యాధివలన కలిగే ప్రమాదాలను వివరించి టి. బి. బిళ్ళల అమ్మకం ఉద్యమాన్ని జయప్రదం చేయాలన్నారు.

ఉస్మానియా అనుపత్రి రిసైర్డు సూపరింటెండెంట్ డా॥ ఎం- కె- పండిట్ కూడ వ్యాధివలన కలిగే ప్రమాదాల్ని వివరించారు.

ఎర్రగడ్డ క్షయ అనుపత్రి సూపరింటెండెంట్ డా॥ కన్వల్ చందర్ వందన సమర్పణం చేశారు.

దేశమంతా ఉద్యమం

క్షయవ్యాధి బిళ్ళల అమ్మకం ఉద్యమానికి నేడు ఢిల్లీలో కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ రాజ్యలక్ష్మి ప్రారంభోత్సవంచేశారు. అలాగే మిగిలిన చోట్ల ప్రారంభోత్సవాలు జరిగినవి. అక్టోబర్ 2 మంది జనవరి 23 రిపబ్లిక్ దినోత్సవం వరకూ ప్రతి ఏటా యీ ఉద్యమం నిర్వహించ బడుతుంది

యు. పి. ఆహార సత్యాగ్రహుల విడుదల

లక్నో, అక్టోబర్ 2

ఆహార సమస్యపై జరిగినఆందోళన సందర్భంగా యిటీవల ఉత్తర ప్రదేశులో అరెస్టుచేయబడిన సుమారు 3 వేలమంది నేడువిడుదలచేయబడినారు.

అణుప్రయోగాల నిషేధంపై ఒప్పందం

అక్టోబర్ 31 న జెనీవాలో విదేశాంగ మంత్రుల సమావేశానికై సూచన

లండన్, అక్టో 2

అణుప్రయోగాల నిషేధం విషయమై ఒక ఒప్పందానికి వచ్చేనిమిత్తం అక్టోబర్ 31 వ తేదీన జెనీవాలో విదేశాంగమంత్రుల సమావేశం జరగాలని మూడు అగ్రరాజ్యాలకు నేడు రష్యా ప్రతిపాదించినది.

కిషి ప్రకటన

టోక్యో, అక్టో 2

జపాన్ భూభాగంపై అణుఆయుధాల్ని ప్రవేశపెట్టడానికి జపాన్ సమ్మతించదని ప్రధాని కిషి నిన్న పార్లమెంటులో ప్రకటించారు.

రాజస్థాన్ ఉద్యోగుల జీతాల హెచ్చింపు

జైపూర్, అక్టోబర్ 2

రాజస్థాన్ ప్రభుత్వం నెలకు రు. 200 కు మించని వేతనంగల ఉద్యోగులకు రు. 5 కరువు భత్యాన్ని హెచ్చిస్తూ నేడు ఒక ప్రకటనచేసింది.

జనరల్ తిమ్మయ్య

పూర్తిగా కోలుకొనడంతో ఆసుపత్రినుండి విడుదల

వాషింగ్టన్, అక్టో 2

ఇటీవల అస్వస్థతగాఉండి వాల్టర్ రీడ్ సైనిక ఆసుపత్రిలో చేరిన భారత సర్వసేనాని జనరల్ తిమ్మయ్య పూర్తిగా కోలుకొనడంతో నేడు ఆసుపత్రినుండి విడుదల చేయబడినారు.

జాతిపిత ఆదర్శాలకు అంకితం కావాలి

గాంధీ జయంతి సభలలో పలువురి ఉద్బోధ: దేశమంతా వైభవంగా ఉత్సవాలు

ఆంధ్రప్రదేశ్‌లో మంత్రుల 'పదయాత్ర' ప్రారంభం

న్యూఢిల్లీ, అక్టోబర్ 2

పూజ్య బాపూజీ 89 వ జన్మదినోత్సవం నేడు దేశమంతటా వైభవోపేతంగా జరుపుకోబడింది. ప్రార్థనలు, సూత్రయజ్ఞం, గాంధీజీ సందేశ చర్చలు జయంతి ఉత్సవాలలో ప్రధాన పాత్ర వహించాయి. మహాత్మునిపట్ల భక్తి ప్రపత్తులతో నిర్మాణ, సంఘసేవా కార్యక్రమాలపాలు కూడ యీ రోజున పలుచోట్ల నిర్వహించబడినవి.

భారత రాజధాని ఢిల్లీలో నేటి తెల్లవారుజామున గాంధీజీ సమాధి-రాజఘాట్-వద్ద సమష్టి ప్రార్థనలు, నూలువడకడం జరిగినవి ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్, కేంద్ర మంత్రులు. యితర ప్రముఖులు పాల్గొన్నారు. వారంతా నూలు వడికారు.

వేలాది ఢిల్లీపౌరులు, విదేశీ రాయబారులు సమాధి వద్దకువచ్చి పూలమాలలు వేశారు. ఢిల్లీలోని విదేశీ విద్యార్థులుకూడ గాంధీజీ సమాధిపై పూలగుత్తులు ఉంచారు.

వారి తరపున శ్రీ జీవరత్నం ప్రసంగిస్తూ జాతిపిత ఆదర్శాలకు ప్రతి ఒక్కరూ అంకితం కావాలన్నారు ఇంకా పలుచోట్ల సభలలో పలువురు అలా ఉద్బోధించారు.

ఉత్తర ప్రదేశ్ గవర్నర్ శ్రీ వి. గిరి లక్నోలోని సెక్రటేరియట్‌లో నిలువెత్తు గాంధీ చిత్రపటాన్ని ఆవిష్కరించారు. సభకు ముఖ్యమంత్రి డా॥ సంపూర్ణానంద్ అధ్యక్షత వహించారు.

బొంబాయి సమీపంలోని గాంధీగ్రామంవద్దకూడ ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చ్యవన్ గాంధీ చిత్రపటాన్ని ఆవిష్కరించారు పోర్‌బందర్‌లో సమూహ ప్రార్థనలుజరిగినవి. మద్రాసులో బీదలకు అన్నదానంకూడ జరిగింది. శ్రీనగర్‌లో యీ సందర్భంలో సర్దార్ రియాసత్ కరణ్ సింగ్ గౌరవ వందనాన్ని స్వీకరించారు.

నేటినుండి జమ్ముకాశ్మీర్‌లో సమాజాభివృద్ధి కార్యకలాపాలు అధికం చేయబడినవి.

హైదరాబాద్‌లో

హైదరాబాద్, అక్టోబర్ 2, ఆంధ్రప్రదేశ్ అంతటా నేడు వివిధ రాజకీయ పార్టీలు, కార్మిక సంస్థలు, సాంఘిక సంస్థలు గాంధీజయంతి ఉత్సవాల్ని జరుపుకొన్నవి. ప్రభాతఫేరీలు, పతాకావిష్కరణ సూత్రయజ్ఞం, పిల్లలకు మిఠాయి పంపిణీకూడ కార్యక్రమంలో ఉన్నవి.

అయితే యీ సంవత్సరం గాంధీ జయంతి ఉత్సవాలలో ప్రత్యేకత మంత్రులు, తదితర కాంగ్రెసు వాయకులు "పదయాత్ర" ను ప్రారంభించడం, కాంగ్రెసు వాయకులు, ప్రజల మధ్య సన్నిహిత సంబంధాల్ని నెలకొల్పడానికై ఉద్దేశించబడిన యీ పదయాత్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అనంతపురం జిల్లాలోనూ, యితరమంత్రులు, వాయకులు యితర జిల్లాలలోనూ నేడు పదయాత్రల్ని ప్రారంభించారు, కొందరు శాసనసభ్యులు కూడ పదయాత్రల్ని నేడు ప్రారంభించారు

వివిధవార్డులలోని కాంగ్రెసు కమిటీలు ఉదయం ప్రభాతఫేరీలను తీయడం ద్వారా జయంతి ఉత్సవాలను ప్రారంభించినవి.

కసాయి దుకాణాలు మూసివేయబడినవి. గోవధనిషేధోద్యమ సందర్భంగా ఎట్టి దుస్సంఘటనా జరగకుండా చూడడానికై పోలీసుబందోబస్తు ఉంచబడింది.

సరూర్‌నగర్‌లో

సరూర్‌నగర్‌లో ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డి నేటిఉదయం పతాకాన్ని ఎగురవేయడంతో రాజధాని నగరంలో గాంధీ జయంతి ప్రారంభమైనది. అక్కడ రాబోయే ఎఐసిసి సమావేశానికి వాలంటీర్లకు శిక్షణ యివ్వబడుతున్నది. వాలంటీర్ల వందనాన్ని శ్రీ రంగారెడ్డి స్వీకరించారు. విద్యాలయ ప్రిన్సిపాల్ ప్రొ॥ శర్మ శ్రీశాకూర్ భాయిషా ప్రసంగించారు, సమష్టిగా నూలువడికే కార్యక్రమం నిర్వహించబడింది. ప్రాంతీయ ఖాదీ గ్రామోద్యోగ విద్యాలయవిద్యార్థులు నగర ప్రముఖులు అందు పాల్గొన్నారు. మహాత్మాగాంధీకి ప్రియమైన 'వైష్ణవజనతో' పాటతో సరూర్‌నగర్ ఉత్సవాలు ముగిసినవి అంతకుముందు ప్రదేశ్ సేవాదళానికిచెందిన శ్రీసత్యనారాయణ పి.సి.సి. అధ్యక్షునికి తదితరులకు స్వాగతమిచ్చారు, కుమారి శాంత వందన సమర్పణంచేసింది.

శ్రీ రంగారెడ్డి ప్రసంగం

శ్రీరంగారెడ్డి వాలంటీర్ల నుద్దేశించి ప్రసంగిస్తూ మహాత్మాగాంధీ బోధనల ప్రభావం ప్రపంచ ప్రజలందరిపైనా పడిందన్నారు మానవజాతి మహోన్నతి ఎన్నటికీ మరవలేదన్నారు. ఆయన సత్య అహింసా సిద్ధాంతం స్వాతంత్ర్య సమరానికి వెన్నెముక అయి పలువ ప్రజలకు జ్ఞానజ్యోతి అయినది.

వేలాది కాంగ్రెసువాదులు రాష్ట్రములోని 1800 మండలి కాంగ్రెసు ప్రాంతాలలోనూ త్వరలో పదయాత్రను ప్రారంభిస్తారని ఆయనన్నారు. మహాత్మాజీ అభీష్టమైన అస్పృశ్యతా నివారణ యంతా పూర్తిగా నెరవేరకపోవడం విచారకరమన్నారు. కాంగ్రెసువాదులు పూనుకొని దానిని జయప్రదంచేయాలన్నారు

పరస్పర అవిశ్వాసం సర్వానర్థాల మూలం

నిరాయుధీకరణను గురించిన నివేదికలో యూనో కార్యదర్శి హామర్షెల్డు అభిప్రాయం

ఐక్యరాజ్యసమితి, అక్టోబరు 2

వివిధ దేశాలమధ్య పరస్పరం నమ్మకం లేకపోవడమే భయాందోళనలకు, అనుమానాలకు, అంతర్జాతీయ తీవ్రతకు ప్రధాన కారణమని ఐక్యరాజ్యసమితి కార్యదర్శి ప్రధాని దాగ్ హామర్షెల్డు నిన్న నిరాయుధీకరణపై ఒక నివేదికను సమితికి అందజేస్తూ పేర్కొన్నాడు.

అంతర్జాతీయ తీవ్రతను తొలగించడానికి నిరాయుధీకరణకు తోడ్పడ డానికి గమనార్హమైన చర్యలు తీసుకొనేనిమిత్తం తాము సిద్ధపడే రంగాలను గురించి ఆయాదేశాలు పేర్కొంటే అ విషయము, ఆయుధ సంపత్తిని గురించిన స్పష్టమైన సమాచారాన్ని తెలియబరచాలన్నమాటన ఐక్యరాజ్యసమితి పరిశీలించడానికి పూనుకోగలదనికూడా హామర్షెల్డు తన నివేదికలో పేర్కొన్నాడు

జెనీవాలో నిరాయుధీకరణకు అవకాశం కల్పిస్తూ అణ్వస్త్ర విశేషాలను గురించి నిపుణుల సమాలోచనలు సాగాయి. అవి ఆయుధ సమాచారాన్ని పరస్పరం అందచేసుకోడానికి ప్రథమ అవకాశంగా పనికివచ్చాయని హామర్షెల్డు అన్నాడు.

హామర్షెల్డు నివేదిక నిరాయుధీకరణాంశం చర్చకువచ్చినప్పుడు ఐక్యరాజ్యసమితి ప్రస్తుత జనరల్ అసెంబ్లీలో పరిశీలింప బడుతుంది.

అంతర్జాతీయ కంట్రోల్ పద్ధతిని గురించి అణ్వస్త్ర ప్రయోగాల నిషేధాన్ని గురించి ఒప్పందాన్ని కుదుర్చుకోడానికి అగ్రరాజ్యాలవారు జెనీవాలో యీనెల 31 న సమావేశం కానున్నారు. ఈ సందర్భంగా నిరాయుధీకరణ సమస్య ప్రస్తావించి హామర్షెల్డు పరిస్థితి అంత విరాళాకరంగా మాత్రం లేదన్నాడు.

పరస్పర అవిశ్వాసం సర్వానర్థాల మూలం

నిరాయుధీకరణను గురించిన నివేదికలో యూనో కార్యదర్శి హామర్షెల్డు అభిప్రాయం

ఐక్యరాజ్యసమితి, అక్టోబరు 2

వివిధ దేశాలమధ్య పరస్పరం నమ్మకం లేకపోవడమే భయాందోళనలకు, అనుమానాలకు, అంతర్జాతీయ తీవ్రతకు ప్రధాన కారణమని ఐక్యరాజ్యసమితి కార్యదర్శి ప్రధాని దాగ్ హామర్షెల్డు నిన్న నిరాయుధీకరణపై ఒక నివేదికను సమితికి అందజేస్తూ పేర్కొన్నాడు.

అంతర్జాతీయ తీవ్రతను తొలగించడానికి నిరాయుధీకరణకు తోడ్పడ డానికి గమనార్హమైన చర్యలు తీసుకొనేనిమిత్తం తాము సిద్ధపడే రంగాలను గురించి ఆయాదేశాలు పేర్కొంటే అ విషయము, ఆయుధ సంపత్తిని గురించిన స్పష్టమైన సమాచారాన్ని తెలియబరచాలన్నమాటన ఐక్యరాజ్యసమితి పరిశీలించడానికి పూనుకోగలదనికూడా హామర్షెల్డు తన నివేదికలో పేర్కొన్నాడు

జెనీవాలో నిరాయుధీకరణకు అవకాశం కల్పిస్తూ అణ్వస్త్ర విశేషాలను గురించి నిపుణుల సమాలోచనలు సాగాయి. అవి ఆయుధ సమాచారాన్ని పరస్పరం అందచేసుకోడానికి ప్రథమ అవకాశంగా పనికివచ్చాయని హామర్షెల్డు అన్నాడు.

హామర్షెల్డు నివేదిక నిరాయుధీకరణాంశం చర్చకువచ్చినప్పుడు ఐక్యరాజ్యసమితి ప్రస్తుత జనరల్ అసెంబ్లీలో పరిశీలింప బడుతుంది.

అంతర్జాతీయ కంట్రోల్ పద్ధతిని గురించి అణ్వస్త్ర ప్రయోగాల నిషేధాన్ని గురించి ఒప్పందాన్ని కుదుర్చుకోడానికి అగ్రరాజ్యాలవారు జెనీవాలో యీనెల 31 న సమావేశం కానున్నారు. ఈ సందర్భంగా నిరాయుధీకరణ సమస్య ప్రస్తావించి హామర్షెల్డు పరిస్థితి అంత విరాళాకరంగా మాత్రం లేదన్నాడు.

సైప్రస్‌లో మళ్ళీ కలతలు ప్రారంభం: కర్ఫ్యూ విధింపు

నికోషియా, అక్టో 2

సైప్రస్ ప్రజలు తోసివేసిన కొత్త రాజ్యాంగాన్ని బ్రిటిష్ ప్రభుత్వం అమలు జరిపినందుకు నిరసనగా నేడు సైప్రస్ లో పెద్ద ఎత్తున ప్రదర్శనలు జరిగినవి.

రక్షణ దళాలు 'ఇఓకా' తేంద్రాలపై దాడిచేసినవి. ఆ సంఘర్షణలలో ఒక 'ఇఓకా' వాలంటీరుకు తీవ్రంగా గాయాలు తగిలినవి. బ్రిటిష్ సైనికులపై బాంబులు విసరగా అందు నలుగురు గాయపడ్డారు.

ప్రదర్శనల ఫలితంగా నేడు నికోషియాలో కర్ఫ్యూ విధించబడింది.

ఈరాజ్యాంగాన్ని టర్కీ ప్రభుత్వం ఆమోదించినది. గ్రీసు వ్యతిరేకించినది.

అద్వైత కంట్రోలు చట్టం అప్పీళ్లు

హైదరాబాద్, అక్టోబర్ 2

1954 సం॥ రపు అద్వైత కంట్రోలు చట్టంక్రింద సికింద్రాబాద్ ప్రాంతానికి సంబంధించిన అప్పీళ్ళు జిల్లా జడ్జికి చేసుకోవలసి ఉన్నది. ఈ సంవత్సరము ఏప్రిల్ 1 వ తేదీనుండి అమలు జరిగిన కొత్త న్యాయ పరిపాలనా వ్యవస్థలో జంట నగరాలు ఒకే యూనిటుగా పరిగణించబడినవి. సికింద్రాబాద్ జిల్లాజడ్జి కోర్టు రద్దు అయింది. 1958 సం॥ రపు అద్వైత కంట్రోలు సవరణ చట్టంక్రింద హైదరాబాద్ ప్రాంతపు కేసులలో అప్పీలు చేయవలసిన కోర్టు హైదరాబాద్ స్మాల్ కాజెస్ కోర్టు ఈసవరణ చట్టంరీత్యా సికింద్రాబాద్ కేసులు కూడా ఇక్కడే అపీలు చేసుకోవాలి.

11-9-58 న గజెటులో ప్రకటించబడిన 25 వ సెక్షన్ ప్రకారం, సికింద్రాబాద్ జిల్లా జడ్జి కోర్టు వల్ల నే 1-4-58 న గానీ అనంతరంగానీ కాలదోషం పట్టిన కేసులు, ఆనాడు సదరు కోర్టు రద్దయినందునా, తిరిగి అపీలేటు కోర్టు నిర్ణయించబడినందునా, 30-10-58 న అంటే 1958 సవరణ చట్టం అమలుజరగటంప్రారంభమయ్యే రోజున, అట్టి కేసులు హైద్రాబాద్ స్మాల్ కాజెస్ కోర్టు చీఫ్ జడ్జి వద్ద దాఖలు చేసే యడల అవి సకాలంలో పెట్టుకున్న అప్పీళ్లుగా పరిగణించబడుతవి. పైన పేర్కొన్న ప్రకటన ప్రకారం, సికింద్రాబాద్ జిల్లా జడ్జి వద్ద ఏప్రిల్ 1 వ తేదీవాటికి పెండింగ్‌లో గల కేసులన్నీ స్మాల్ కాజెస్ కోర్టుకు బదిలీ అయినట్లు పరిగణిస్తారు. ఈ విషయమై మరొక ప్రత్యేక ప్రకటన అసాధారణగజెటులో ప్రకటించబడుతుంది. 30-10-58 లోగా స్మాల్ కాజెస్ కోర్టులో అప్పీళ్ళు దాఖలు చేసుకోవలసిందని ప్రజలను కోరడమైనది.

మోటారు బ్యాటరీల ఉత్పత్తి

స్వయం సమృద్ధతా సాధన

న్యూఢిల్లీ, అక్టో 2

మోటారు బ్యాటరీల ఉత్పత్తిలో భారతావని స్వయంసమృద్ధత సాధించింది.

మోటారుబ్యాటరీలను ఉత్పత్తి చేసే సంస్థలు యిప్పుడు భారత దేశములో 18 వున్నాయి. వాటిసాలుసరి ఉత్పత్తి శక్తి 3,16,500 స్టోరేజి బ్యాటరీలు. 1956 లో దేశంలో 3 లక్షల 14 వేల స్టోరేజి బ్యాటరీలు వుత్పత్తి కాగా, 1957 లో 3 లక్షల 24 వేలు ఉత్పత్తి అయ్యాయి. సాలీనా అయిదు లక్షల బ్యాటరీలను ఉత్పత్తి చేసేందుకు యీ ఏడాది జూన్ మధ్యకాలంవరకూ లైసెన్సులు యిచ్చారు. 3 1/2 లక్షల బ్యాటరీలు ఉత్పత్తి అవ్వాలని ద్వితీయ పరిణామిక లక్ష్యం.

భారత దేశంలో ఉత్పత్తి అవుతున్న బ్యాటరీల వాణ్యం విదేశీ బ్యాటరీల వాణ్యానికేమీ తీసిపోదు.

మోటారుబ్యాటరీలను ఉత్పత్తిచేసే సంస్థలు కలకత్తాలో ఆరు, బొంబాయిలో మూడు, బెంగుళూరులో రెండు ఢిల్లీ, మద్రాసులలో చెరి ఒకటి వున్నాయి. వీటికి తోడు మరో వందచిన్న తరహా ఉత్పత్తి సంస్థలు కూడా దేశంలో పనిచేస్తున్నాయి. వాటిసాలుసరి ఉత్పత్తి శక్తి ఒక లక్ష 25 వేల బ్యాటరీలు.

భారత దేశంలో ఉత్పత్తి అయ్యే బ్యాటరీలను విదేశాలకు కూడా ఎగుమతి చేయడం ప్రారంభించారు. 1956 లో సుమారు 14 వేల రూపాయల విలువైన బ్యాటరీలూ, 1957లో సుమారు 15 వేల రూపాయల విలువైన బ్యాటరీలూ విదేశాలకు ఎగుమతి అయ్యాయి.

ఈఏడాది మొదటి ఆరునెల్లలోనూ సింహళ దేశం 13 వేల రూపాయల విలువయిన బ్యాటరీలను దిగుమతిచేసుకుంది. సుమారు 4 వేల రూపాయల విలువయిన బ్యాటరీ పరికరాలు బర్మాకూ, సింహళానికీ అదేకాలంలో దిగుమతిఅయ్యాయి. మోటారుబ్యాటరీల ఎగుమతులను పెంపొందించడానికి అనేక చర్యలు తీసుకుంటున్నారు.

హిందూపురంలో చెరకు ప్రదర్శన క్షేత్రం

హైదరాబాదు, అక్టోబర్ 2

హిందూపురంలో చెరకు ప్రదర్శన క్షేత్రం ప్రారంభించుటకు ఉద్దేశించిన పథకాన్ని ప్రభుత్వం ఆమోదించింది. ఈక్షేత్రం ప్రారంభమయినవాటినుండి 31-3-1959 వరకు మంజూరయింది నిల్వబడి మీద జరిగేఖర్చులో మూడవ వంతు భారత కేంద్ర చెరకు సంఘము భరిస్తుంది. వ్యవసాయ ఖర్చులు, విత్తనాల సబ్సిడీలో సగభాగం కూడా వారు భరిస్తారు ఈపథకంక్రింద ఖర్చులకు గాను రాష్ట్ర ప్రభుత్వం రు. 28,416 లు మంజూరు చేసింది.

రు. 5 వేల దొంగతనం

ఆదిలాబాదు, అక్టోబర్ 2

ఇక్కడ ఎక్సైజు శాఖలోని ఒక క్లర్కు ఇంటికన్నం వేయబడినది. రు 5 వేల ఆస్తి అపహరించబడినది.

విళంబి సం॥ భాద్రపద శు॥ పంచమి
వ 3-44 రోహిణి తె 5-26
రా. వ. 8-36 మొ: 10-22 వరకు
(శాలివాహన శకము: 11-7-1880)
1958 అక్టోబర్ 3 శుక్రవారము.

వస్తువు విలువ

"గ్రామీణులు తలుచుకుంటే వస్తువుల విలువను తమ గ్రామం కోసం స్థిరంగా ఉంచవచ్చును. నేను ఖాదీని ధరిస్తూ ఉంటాను. అయితే ఈ ఖాదీ ఖరీదు ఎప్పుడును మార్పు చెందదు. కారణమేమంటే పత్తిని పండించటం మొదలుకొని బట్టను తయారు చేసుకోవడం వరకూ మాఆశ్రమంలోనే జరుగుతోంది."

— వినోబా.

గోలకొండ పత్రిక
ఫోన్. నెం. 3280
1958 అక్టోబర్ 3
శుక్రవారము

ఆంధ్రప్రదేశ్‌లో నేరాలు

ఈ మధ్య కొంతకాలంనుండి ఆంధ్రప్రదేశ్‌లో నేరాల సంఖ్య అతిశయించుచున్నదను భావము ప్రజలలో వ్యాపించుచున్నది. ఈ భావము వ్యాపించుట, అందుకు తగిన ఆధారములు కనుపించుట, దేశశ్రేయస్సుదృష్ట్యా యే మాత్రమును అభిలషణీయము కాజాలదు. శాంతిభద్రతలనుగూర్చి ప్రజాసామాన్యము నందు సంపూర్ణ విశ్వాసము కలుగజేయగల పరిస్థితులను నెలకొల్పుటకు ప్రభుత్వము బాధ్యత వహించవలసియుండును. దినదినము పెరుగుచున్న నేరాల సంఖ్య ఇటువంటి రిపస్థితులను గూర్చి ప్రజలు సంపూర్ణ విశ్వాసము కలిగియుండుటకు ప్రబల ప్రతిబంధకము కాగలదు.

ఈమధ్య ఆంధ్రప్రదేశ్ హోంశాఖామంత్రిగారు యీ విషయమై ఒక ప్రకటన గావించియున్నారు. ఆ ప్రకటన పత్రికలన్నింటిలోను ప్రచురితమైనది. హోంశాఖామంత్రిగారి వంటి బాధ్యతగల పెద్ద మనుష్యులు చేసిన యీ ప్రకటనకు ప్రత్యేక ప్రాధాన్యము కలదని చెప్పుటలో యెటువంటి సందేహముఉండజాలదు. అందుచేత యీ ప్రకటనలోని సంగతులను గూర్చి ప్రత్యేకముగా గమనించవలసిన అవశ్యకత కలదు. హోంశాఖామంత్రిగారు తమ ప్రకటనలో యీమధ్య కర్నూలు జిల్లాలో నేరాలు యెక్కువయైనట్లు తెలిపియున్నారు. నేరప్రవృత్తిలో ఇన్నాళ్ళు కడప జిల్లా అగ్రస్థానము వహించియుండెడిది. కాని యిప్పుడు కర్నూలు జిల్లా మొదటిస్థానమును ఆక్రమించియున్నదని హోంశాఖామంత్రిగారు తెలిపియున్నారు. కొంతకాలముక్రింద ముఖ్యమంత్రిగారు యీ ప్రాంతాలలో పర్యటించిన సందర్భమున చేసిన ఒక ప్రకటనలో నందికొట్కూరు ప్రాంతమున నేర ప్రవృత్తి యెక్కువగా గోచరించుచున్నదని తెలిపినట్లు మాకు జ్ఞాపకము కలదు. మొత్తముమీద ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలయందు నేరాల సంఖ్య పెరుగుచున్నట్లు నిర్వివాదాస్పదముగా అంగీకరించవచ్చును.

ఈ నేరాల సంఖ్య యీ విధముగా పెరుగుటకు కారణమేమియను ప్రశ్న సహజముగా ఉత్పన్నమగుచున్నది. ఈ విషయమై తగు విచారణ గావించవలసిన ఆవశ్యకత కలదు. ఈ నేరాలు అతిశయించుచున్న ప్రాంతాల పరిస్థితులను పరిశీలించి, కారణాలను తెలుసుకొని, నేరాలను అరికట్టుటకు గట్టి యేర్పాటులను గావించవలసిన అవశ్యకత కలదు. గట్టి యేర్పాటులు జరుగని చో యీ నేరాలు యిదేవిధముగా పెరిగి, నేరాల మనస్తత్వము క్రమక్రమముగా ఇతర ప్రాంతాలకుగూడ వ్యాపించు ప్రమాదము కలదు. అందుచేత యీ విషయమై తత్క్షణమే తగిన కట్టుదిట్టాలు చేయవలసిన బాధ్యత ప్రభుత్వముమీదకలదు

ఈ మధ్య హైదరాబాదు నగరములోకూడ దొంగతనాలు జరిగిన సంఘటనలు మా దృష్టికి వచ్చినవి. ఇతర జిల్లాలలోగూడ నేరాలు యెక్కువయగుచున్నవని తెలియుచున్నది. శాంతి భద్రతలను కాపాడుట ప్రభుత్వముయొక్క ప్రప్రథమమైన మరియు ముఖ్యాతిముఖ్యమైన బాధ్యత. కావున ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యీ విషయమై సంపూర్ణ పరిశీలన గావించి, నేరాలను పూర్తిగా నిరోధించుటకు తీవ్రమైన చర్యలను తీసికొనవలసియుండును. ఈ విషయమై అశ్రద్ధ, అజాగ్రత్త, ఆలస్యము సరియైనవి కాజాలవు.

.....

చలివాగుమీద డాం నిర్మాణం

కేంద్రంచే 17 లక్షలు మంజూరి

వరంగల్, అక్టోబరు 2

పరకాల తాలూకాలోగల "చలివాగుమీద" మధ్యతరగతికి చెందిన ఒక డాంను నిర్మించుటకుగాను భారత ప్రభుత్వం ఏడేడు లక్షల రూపాయలను మంజూరి చేసినట్లు అధికార వర్గాల ద్వారా తెలుస్తున్నది. ఈడాం నిర్మాణంవల్ల 2 వేల ఎకరాలు వానకాలంలో 5 వందల ఎకరాలు వేసంగి కాలంలో సేద్యం కాగలదు. ఈనిర్మాణానికిగాను అవసరమైన సర్వే జరుగుతున్నది ఇది రెండవ పంచవర్ష ప్రణాళికా కాలంలో పూర్తి చేయుటకు నిర్ణయించబడినది.

ఐయ్యారం చెర్యగట్లను కాసు చేయుటకు కాల్వలను పరిచేయుటకుగాను రు. 3.80లక్షలను రాష్ట్రప్రభుత్వం మంజూరి చేసినట్లుకూడా తెలుపబడింది. ఇది పురాతనమైన చెరువు అగుటవలన చెరువుగట్లకు చాలావట్టం వాటిల్లినట్లు భావించ బడుతున్నది. తరంగల్లుజిల్లా డివిజనల్ ఇంజనీరు ఈ పనిగురించి చాలా శ్రద్ధతో పనిచేస్తూ ఉన్నారు. ఈ చెరువు ఇల్లెందు తాలూకాలో గార్లవద్ద కలదు, ఇది చరిత్ర ప్రసిద్ధమైన చెరువుకూడా. కాకతీయుల కాలంనాటి నిర్మాణం కావున ప్రభుత్వం చర్యలుతీసుకొనటం చాలా ముదావహమని భావించ బడుతుంది.

వ్యవసాయ ప్రదర్శనం

వరంగల్లు వ్యావసాయిక మరియు పారిశ్రామిక ప్రదర్శనం ఈసంవత్సరం డిసెంబరు మొదటివారంలోపల్పాటు చేయుటకుగాను గత కొద్దిరోజుల క్రితం జిల్లాకలెక్టరు శ్రీ మోసిఖిన్ పబ్బీరు అధ్యక్షతన సమావేశమైన అడ్-హాక్ కమిటీ నిర్ణయించింది. నియమావళి తయారు చేయుటకు ఉపసంఘంకూడా ఏర్పాటు చేయబడింది

[స్వ- వి]

విశాఖపట్నం జిల్లా రాజయ్యపేట ఎస్టేటుకు అజ్వామునష్టపరిహారం క్రింద రు. 876 లు ధరావత్తు చేసినట్లు సెటిల్మెంట్ల డైరెక్టరు ప్రకటించారు.

పి. సి. సి అధ్యక్షుని హామీతో దీక్షా విరమణ

గోవధ నిషేధ బిల్లు వచ్చే శాసనసభ సమావేశంలో ప్రవేశపెట్టుటకు ప్రయత్నం

హైదరాబాదు, అక్టోబరు 2

నిన్న మధ్య రాత్రి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు విడతల రంగారెడ్డి ఇచ్చిన హామీ ఫలితంగా స్వామి రామచంద్రవీర్ గత 41 దినాలనుండి గోవధ నిషేధానికై సాగిస్తున్న నిరశన దీక్షను విరమించారు.

రాష్ట్ర ప్రభుత్వం త్వరలో శాసనం ద్వారా గోవధను నిషేధించాలని స్వామీజీ ఆకాంక్షయై ఉన్నది. ప్రభుత్వం ఇందుకు పూనుకొనేలా చేయుటకై వీరు దీక్షను ప్రారంభించినందిరి వీరి నిరశన దీక్షకు సానుభూతి సూచకంగానే సెప్టెంబరు 30 వ తేదీన జంట నగరాలలో హర్తాళం జరుగడం ఆ తర్వాత తీయబడిన ఊరేగింపుపై పోలీసు లాఠీ ఛార్జీ చేయవలసి రావడం ఈ సందర్భంలో పలువురు అరెస్టు చేయబడటంజరిగినది. ఈ వివరాలన్నీ ఎప్పటికప్పుడు పాఠకులకు అందిచ్చాము.

శ్రీ పి. రంగారెడ్డి గత రాత్రి రెండు గంటలకు స్వామీజీని కలసి కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ గోవధ నిషేధాన్ని అభిలషిస్తున్నదని శాసన సభముందు ఈ సందర్భంలో బిల్లు కలదని వచ్చే సెషన్‌లో ఇది సభచే పరిశీలింపబడి ఆమోదింప చేయుటకు కాము కృషి చేయగలమని హామీ ఇచ్చారు.

స్వామీజీ తమ దీక్షా విరమణకై వచ్చే ఆసెంబ్లీ సమావేశంలో ఈ బిల్లు శాసనసభ ముందుకు తేబడాలని గోవధను పూర్తిగా నిషేధించాలని ఈ ఉద్యమ సందర్భంలో పోలీసులు పెట్టిన అన్ని కేసులు ఉపసంహరింపబడాలని కోరారు. వీరు తెల్పిన షరతులన్నీ అంగీకరింపబడినవి. శ్రీ రంగారెడ్డిగారు నిమ్మ రసాన్ని ఇవ్వడంతో స్వామి ఉపవాస దీక్షను విరమించారు.

ఉత్తమ గ్రంథాలకు 37 బహుమతులు

తెలుగులో 4 గ్రంథాల ఎన్నిక

న్యూఢిల్లీ, అక్టో 2

37 గురు ఉత్తమ గ్రంథ కర్తలకు ఒక్కొక్కరికి రు. 500 చొప్పున బహుమతులు యిచ్చే పథకంలో యిప్పుడు బహుమతులు వచ్చినవారిపేర్లు ప్రకటించబడినవి. అందు ఐదుగురి గ్రంథాలు అత్యుత్తమమైనవిగా నిర్ణయించబడినవి. వీరికి మరో రు. 500 చొప్పున బహుమతి లభిస్తుంది.

తెలుగులో శ్రీ సామ్రాజ శ్రీనివాసులు వ్రాసిన "పమితినాలి, ఎందుకు తినాలి" అనే గ్రంథానికీ, యింకా శ్రీ ఎ-వి-ఎస్ రామారావు వ్రాసిన "పాపము ఎలా పెంచాలి" శ్రీ టి. రామచంద్రరావు వ్రాసిన "భూదేవి" జి సురమౌళి వ్రాసిన "కలసి బతుకుదాం" అనే గ్రంథాలకు బహుమతులు లభించినవి.

టి. బి. సీల్ అమ్మకం ఉద్యమం

టి బి. (క్షయ) సీళ్ళను అమ్మే ఉద్యమానికి గురువారం ప్రారంభోత్సవం జరిగింది పిటిద్వారా వచ్చిన డబ్బు క్షయనివారణకు వినియోగించబడుతుంది.

నెల్లూరుప్రాంతంలో ధాన్యసేకరణ

కేంద్ర ఉద్యోగుల ప్రవర్తనవల్ల ఏర్పడిన ఆందోళనకరస్థితి

ఏరూరు, అక్టోబరు 2

కేంద్ర ప్రభుత్వం ధాన్యసేకరణ ఉద్యోగులు ధాన్యాన్ని సేకరించడంలో విచక్షణారహితంగా వ్యవహరించడంపై ఆందోళనను వ్యక్తంచేస్తూఏలూరు పట్టణ కాంగ్రెసు కమిటీ ఒక తీర్మానాన్ని చేసినది.

ఈ ఉద్యోగులు అవలంబించిన వైఖరి, రైస్ మిల్లర్లు కాని వ్యవధీ లేకుండా తమ మిల్లుల మూసివేయడానికి నిర్ణయించుకొనడంవల్ల స్థానిక మార్కెట్లలో బియ్యం ధరలు విపరీతంగా పెరిగినవని ఇందువల్ల పేదతరగతి ప్రజలు మధ్యతరగతి వారికి ఇబ్బందులు పెరిగినవని ఇందు పేర్కొనబడినవి.

పట్టణ కాంగ్రెసు కమిటీ స్థానిక ప్రజల అవసరాలకు పరిపోను ధాన్యాన్ని ఉంచి మిగతా నిల్వలనే కేంద్రం స్వాధీనం చేసుకోవాలని కోరినది.

.....

హైదరాబాదు, అజమాబాదులోని స్వస్తిక్ బాలికల్ కంపెనీ యజమానులకూ, పనివారికీ మధ్య కార్మికుల కొన్ని కోర్కెల సందర్భంలో ఏర్పడిన పారిశ్రామిక వివాదం పరిష్కారం నిమిత్తం హైదరాబాదు పారిశ్రామిక ట్రిబ్యునల్ కు నివేదించబడింది.

అల్వాల్ సంస్కృత కళాశాలకు కేంద్రంచే రు. 25వేల గ్రాంటు

అక్టోబర్ 22న లోకసభ స్పీకర్ చే కళాశాలకు ప్రారంభోత్సవం

హైదరాబాద్, అక్టో 2

అల్వాల్ సంస్కృత కళాశాలకు అక్టోబర్ 22 వ తేదీన లోకసభస్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ ప్రారంభోత్సవం చేస్తారు. కేంద్ర విద్యామంత్రి డా॥ శ్రీ మాలి అధ్యక్షత వహిస్తారు.

ఈ కళాశాలకు భారత ప్రభుత్వ విద్యాశాఖ రు. 25,000 మంజూరి చేసింది.

యు.పి.లో అధిక వర్షాలకు 43 గురి మృతి

24.3 లక్షల ఎకరాలపై పంటకు దెబ్బ

లక్నో, అక్టో 2

గత ఐదు దినాలుగా ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని పశ్చిమ జిల్లాలందు కుంభవృష్టి కురిసిన ఫలితంగా 43 గురు చనిపోయారనీ 24.3 లక్షల ఎకరాల మీది పంటకు నష్టమేర్పడిందనీ తెలుస్తున్నది.

నిన్న యు.పి. విధానసభలో యీ వర్షంవల్ల కలిగిన నష్టాలను రాష్ట్ర రెవెన్యూమంత్రి శ్రీ చరణసింగ్ తెలిపారు.

పాకిస్తానుకు అమెరికా, బ్రిటన్ల ఋణం

ఆర్థికమంత్రి అంజదలీ ప్రకటన

కరాచీ అక్టో 2

పాకిస్తాన్ అభివృద్ధి ప్రణాళికల నిర్వహణకై అమెరికా అభివృద్ధి ఋణ నిధినుండి 50 మిలియన్ డాలర్లు అప్పుగా ఇవ్వడానికి అంగీకరించిందని గతరాత్రి పాకిస్తాన్ ఆర్థికమంత్రి అంజదలీ ప్రకటించాడు

బ్రిటన్ కూడా పదిమిలియన్ పౌండ్లు ఋణంగా యివ్వడానికి అంగీకరించిందట.

60 గంటల నిర్విరామ సైక్లింగ్

ఆదిలాబాద్, అక్టోబర్ 2

ఇక్కడ హైద్రాబాదునుండివచ్చిన ఆస్ట్రేలీ అలీ అను వతడు 60 గంటలు నిర్విరామంగా సైకిల్ త్రొక్కాడు. ఆదిలాబాదు మున్సిపల్ కౌన్సిల్ చైర్‌మెన్ మహాజన్ రాములు ఈ సైక్లిస్టుకు రు. 50 బహుమతి ఇచ్చారు.

ప్రపంచంలోకెల్లా ఎత్తయినమట్టి ఆనకట్ట

పోర్ట్‌లాండ్(ఓరగాన్), అక్టోబరు 2

అమెరికా వాయువ్యాన ఉన్న వాషింగ్‌టన్ రాష్ట్రంలో లక్షలాది టన్నుల మట్టితోనూ, రాళ్ళతోనూ ఒక ఆనకట్ట నిర్మించటం పూర్తి కావస్తున్నది. ప్రపంచంలో మట్టితో కట్టిన ఆనకట్టలు అన్నిటికంటే ఇది ఎత్తుగా ఉంటుందని అంటున్నారు. శరత్ ఋతువు వాటికి పూర్తియే ఆ 160 మీటర్ల డాం ఆపే నీరు సుమారు 2,50,000 గృహాలకుఅవసరమైన విద్యుచ్ఛక్తిని సరఫరా చెయ్యగలదు.

ప్రదర్శనల పన్ను డబ్బుకూడా రసీదుగానీ,చెక్కుగానీ జతపరచాలి

(5) టికెట్టు లేకుండా ఎవరినైనా రానిచ్చినా, పన్ను శాలంలో చెల్లించకపోయినా, లేక చట్టాన్ని యితరత్రా ఉల్లంఘించినా రు- 500లవరకు జరిమానా విధించబడుతుంది. పన్ను బకాయాలను గూడా భూమి శిస్తు బకాయవలెనే రాబట్టుటకూటానికి ప్రభుత్వానికి అధికారం వుంటుంది.

5. వినోద పన్నుల అధికారి అడ్మిషన్ రిజిస్టర్లు తనిఖీ చేయవచ్చు. రిటరన్లు పంపుటకు యజమానులకు అనుమతి యిచ్చుట, వాటిని స్వీకరించుట, టిక్కెట్లకు ముద్రలు వేయుట మొదలగు పనులు, యింకా చట్టనిర్వహణకు అవసరమైన బాధ్యతలను నిర్వహించుట ఆయన కర్తవ్యము.

6. అపీళ్ళు:— వినోదాలపన్ను అధికారి ఉత్తరువులపై కమ్మర్షియల్ ఆఫీసరుకూ, ఆయన ఉత్తరువులపై అమ్మకం పన్నుల డిప్యూటీ కమీషనరుకూ అపీలు చేయవచ్చు. అమ్మకాల పన్ను కమీషనర్ అంటే కమర్షియల్ పన్నుల కమీషనర్ తన క్రింది అధికార్లు ఉత్తరువులు దేనినైనా ప్రభుత్వ అజ్మాయిషీకి లోబడిమార్చవచ్చు.

7. ఈ చట్టం నిబంధనలను గురించి ఏవైనా అనుమానాలువస్తే, సినీమా ప్రొజెక్టర్లు. ముఖ్యంగా తెలంగాణాలోనివీ, అసిస్టెంటు లేక డిప్యూటీ కమర్షియల్ పన్నుల అధికార్లను అడిగి తెలుసుకోవచ్చు.

ఆదిమజాతి విద్యార్థులకై సాంకేతిక సంస్థ

కేంద్ర ఆదిమ జాతి సంక్షేమ మండలి సిఫార్సులు

న్యూఢిల్లీ, అక్టో 2

ఆదిమవాసులకు ఉచితంగాఇచ్చిన భూమినుండి వారిని తెళ్ళగొట్ట గూడదనీ, అయితే వారుజిల్లాకలెక్టర్ అనుమతితో యితర ఆదిమవాసులకు ఆ భూమిని బదిలీచేయవచ్చుననీ కేంద్ర ఆదిమజాతి సంక్షేమ సలహామండలి సమావేశంలో సిఫార్సుచేసింది. యీ సిఫార్సును వివిధరాష్ట్రాలకు అందజేయడం అవుతుంది కేటాయించిన భూమిపై శాశ్వతహక్కులను ఆదిమజాతి వారికి బదిలీచేయడానికి వీలుగా రికార్డులు కయిఫీయతులు మొదలయినవి పూర్తి చేయవలసిందిగా రాష్ట్రాలను కోరడం అవుతుంది. సమావేశానికి శ్రీ జి బి. పంత్ అధ్యక్షత వహించారు ఆయన కార్యక్రమం చాలా మందకొడిగా సాగుతున్నదనీ, పనిని చురుకుగా సాగించడం అవసరమనీ హెచ్చరికచేశారు.

మధ్యప్రదేశ్, ఒరిస్సా, కేరళ, మైసూరు రాజస్థాన్, బొంబాయి రాష్ట్రాలలో భూమి కేటాయింపు విషయంలో షెడ్యూల్డుజాతులకు ప్రాముఖ్యం ఇవ్వబడుతోందని సభ్యులకు వివరపరచడం అయింది. కేరళ,రాజస్థాన్‌లలో అందుబాటులో ఉన్న భూమిలో నూటికి 25 వంతులు షెడ్యూల్డుకులాలకు, షెడ్యూల్డుజాతులకు రిజర్వుచేయడం అయింది.

అడివి ప్రాంతాలలో సహా బంజరు భూములన్నిటినీ, వెనుకబడిన తరగతులకు కవులుకివ్వడానికిపూనికవహించాలని బొంబాయి ప్రభుత్వం జిల్లా అధికారులకు ఉత్తర్వుచేసింది. ఒరిస్సా ప్రభుత్వం భూమి కేటాయింపు విషయంలో షెడ్యూల్డుజాతులకు ప్రాముఖ్యము యిచ్చినది. అంతేకాక ఎద్దులు వ్యవసాయ పరికరాలు విత్తనాలకొనుగోళ్ళ నిమిత్తం కుటుంబానికి 500 రూపాయలు ఆర్థికసహాయం చేయటం అయింది.

సాంకేతిక సంస్థలలోను, యితర విద్యాసంస్థలలోను షెడ్యూల్డు జాతి విద్యార్థులకు ప్రత్యేకంగాసీట్లు కేటాయించాలని సభ్యులు అంగీకరించారు. అంటే షెడ్యూల్డు జాతులకు షెడ్యూల్డు కులాలకు కలిపి కాక యికమంచి వారికి విడివిడిగాసీట్లు కేటాయించడం అవుతుంది. షెడ్యూల్డు కులాలకు, షెడ్యూల్డుజాతులకు నూటికి 20వంతుల సీట్లు కేటాయించాలని కేంద్ర విద్యామంత్రిత్వశాఖ కేంద్రమంత్రిత్వలను, రాష్ట్రప్రభుత్వాలను విశ్వవిద్యాశాఖలయాలను కోరిఉన్నదని సలహా మండలికి తెలియ చేయడమయింది. అట్టివిద్యార్థుల ప్రవేశానికి నిర్ణయించే గరిష్ఠవయఃపరిమితిని 3 ఏండ్లు పెంచవలసినదిగాకూడా విద్యామంత్రిత్వశాఖ కోరింది.

దక్షిణాదిన సాంకేతిక విద్యాసంస్థ

దక్షిణాదిన ఆదిమజాతి వారికి మరోసాంకేతికసంస్థనుఏర్పాటుచేయాలనే ప్రతిపాదనను భారతప్రభుత్వం పరిశీలించడానికి సిద్ధంగాఉందనీ యీ సంస్థ షెడ్యూల్డుజాతుల సంఖ్య అత్యధికంగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో నెలకొల్పబడవచ్చుననీ శ్రీ పంత్ అన్నారు. అయితే ఆదిమజాతిఅభ్యర్థులకు ప్రస్తుత సంస్థలలో కేటాయించిన సీట్లు చాలని సందర్భంలో మాత్రమే కొత్తసంస్థను నెలకొల్పడంఅవుతుంది కొన్నిఆదిమజాతులలో తిరుగుబోతుతనాన్ని నివారించే మార్గాలను సూచించే నిమిత్తం సలహామండలిగురు సభ్యులతోకూడిన కమిటీనొకదానిని నియమించింది. ఈ కమిటీ దేశీయాంగ మంత్రిత్వశాఖకు తన నివేదికను 3 నెలల్లోసమర్పిస్తుంది ఆంధ్రప్రదేశ్‌లో ఎరుకులు, ఏనాది, సుగాలీల సంక్షేమం నిమిత్తం ఒక ప్రత్యేకకార్యక్రమం అమలుజరపబడుతోందనీ గాడియా రోహాల్ల సంక్షేమం నిమిత్తం రాజస్థాన్ రు. 8 లక్షల సొమ్ము కేటాయించిందనీ బొంబాయిలోని దేశదిమ్మరి జాతుల సంక్షేమం నిమిత్తం బొంబాయి ప్రభుత్వం 50. 8 లక్షలు కేటాయించిందనీ, ద్వితీయ పరిణామికక్రింద ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు అమలుజరుపుతున్న ఇలాంటి పథకాల ఫలితంగా ఆదిమవాసులలో దేశదిమ్మరితనం తగ్గిపోగలదనీ సభ్యులకు తెలియచేయడం అయింది.

సంయుక్త ఖాసీ—జాంటియా పర్వతాలజిల్లా అర్థికపునరుద్ధరణకుప్రత్యేక సహాయాన్ని అర్థించడమయిందని శ్రీ పంత్ అన్నారు.

ఆదిమవాసులమ గతంలో ఉపేక్షించడం అయిందనీ, వారిసంక్షేమం విషయంలో సభ్యులు తగుశ్రద్ధ వహించాలనీ శ్రీ పంత్ విజ్ఞప్తి చేశారు.

సికింద్రాబాద్ చేనేత సహకార సంఘంపై దుష్ప్రచారం

కార్యదర్శి శ్రీ చెన్న జ్ఞానోబా ప్రకటన

సికింద్రాబాదు, అక్టోబర్ 2

సికింద్రాబాదు చేనేత సహకార సంఘము [లిమిటెడ్] కార్యదర్శి శ్రీ చెన్న జ్ఞానోబా ఇలా వ్రాస్తున్నారు:

"సెప్టెంబరు నెల 3 వ తేదీ గోలకొండ పత్రికలో "చేనేత సహకార సంఘ పెద్దల పక్షపాత వైఖరి" అను శీర్షికతో సికింద్రాబాదు చేనేత సహకార సంఘమును గురించి సంఘసభ్యులయిన వేలూరి లక్ష్మయ్య శ్రీ తిరిమిల్ల తిరుపతయ్య ఒక ప్రకటన చేసియున్నారు. వాస్తవమునకు యీ సంఘం 500 మగ్గాలతో వస్త్రోత్పత్తిని సాగించుచు సంవత్సరానికి 50 మంది కార్యకర్తలకు రు 25000/-లకుపైగా వేతనములు చెల్లించుచు సుమారు 2000 చేనేత ప్రజలకు జీవనోపాధిని కల్పించుచున్నది. రు. 82 000/- ల వాటాధనముతో వ్యాపారము సాగించుచు గత ఆరు సంవత్సరముల నుండి మొత్తము రు 1,80,000/- ల నికర ఆదాయము సంపాదించినది. సంవత్సరానికి 5 లక్షల రూపాయలు విలువ గల వస్త్రములు ఉత్పత్తి చేయుచు విక్రయము చేయుచున్నది.

"మాకు సహాయము చేయుటలేదు, మావద్ద వస్త్రములు ఖరీదు చేయుటలేదు" యని శ్రీ లక్ష్మయ్య, శ్రీ తిరుపతయ్య తమ ప్రకటనలో పేర్కొన్నారు. గత ఏప్రిల్ మాసములో డైరెక్టర్ ఆఫ్ హేండ్‌లూమ్సు వారు ఒక సర్క్యులరు జారీచేస్తూ మా స్టరు వీవర్సుసద్గగాని లేక సంఘ సభ్యులు వద్దగాని వస్త్రములు ఖరీదు చేయకూడదనియు, ఖరీదు చేసిన వస్త్రములపై రిబేటు ఇవ్వకూడదనీ తెలిపియున్నారు. కేవలము సంఘ జ్ఞానసూత్రాలు, కూళ్ళు ఇచ్చి చేయించిన వస్త్రాలపైన మాత్రమే రిబేటు ఇవ్వవలసినదని తెలిపినారు కావున ఈ సర్క్యులరు జారీచేసినప్పటినుండివస్త్రములు ఖరీదుచేయుపద్ధతి కచ్చితముగా అమలు జరుపబడుచున్నది. శ్రీ తిరిమిల్ల తిరుపతయ్య ఆధ్వేకసార్లు వచ్చి చాలా కష్టపరిస్థితిలో ఉన్నానని చేడుకొని సుమారు రు. 300/-లప్పుగాసంఘమునుండి తీసుకొని వేటివరకు చెల్లించలేదు "శాలిబండ ఫ్యాక్టరీలో మాకు పని గల్పించలేదు"యని వారు తెలుపుచున్నారు. వీరు సంఘ నియమముల ప్రకారము దరఖాస్తు పెట్టుకొనిచేయుటకు ఒప్పుకున్నతో సంఘము వీరికి పని గల్పించుటకు సిద్ధముగా ఉన్నది.

"చేనేతవారికొరకై లక్షల రూపాయలు ప్రభుత్వము వారు ఇచ్చుచున్నారు" యని ప్రకటించినారు. 8000 సభ్యత్వము గలిగిన ఈసంఘమునకు వేటివరకు కేవలము రు. 70,000/- మాత్రమే యిచ్చినారు. ఇట్టి రూపాయలకు కిస్తులు రూపమున చెల్లించవలసినదని ఒత్తిడి చేయుచున్నారు.

"చేనేతకాలనీ హైదరాబాదుకు 28 మైళ్ళ దూరములో యున్న అల్యాబాదుగ్రామములో నిర్మించుచున్నారు" యని తెలిపినారు. సంఘ కార్యవర్గము వారు కాని సంఘ పెద్దలు గాని కేవలం అల్యాబాదుగ్రామములోనే చేనేత కాలనీ నిర్మించవలెనని ప్రభుత్వము వారిని కోరలేదు. హైద్రాబాదులో గూడ కాలనీ నిర్మించవలెనని కోరినారు హైద్రాబాదులోస్థానముయొక్క విలువఅధికమగుటచే, తక్కువఖర్చుతో గ్రామ ప్రాంతాలలో నిర్మించాలని ప్రభుత్వమువారుఆలోచించుచున్నారు.

"అల్యాబాద

సమర్పించిన 14 వ వారం

బాంబే ఫిలిమ్స్ వారి

యహూదీ

తా॥ సోహరాబ్ మోడి, నిగార్, దిలీప్‌కుమార్, మీనాకుమారి.

నిర్మాత: సావక్ బి. వాచ.

దర్శకత్వం: బిమల్ రాయ్.

సంగీతం: శంకర్ జైకిషన్.

రాయల్ హైదరాబాద్.

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

(శ్రీసినీ కార్పొరేషన్ విడుదల).

(Trupix)

సింధీ ఫ్యాక్టరీ లాభాలు

1957-58లో 3 కోట్ల 52 లక్షల రూపాయలు

న్యూఢిల్లీ, అక్టో 2

1957-58లో సింధీ ఎరువులూ, రసాయనికాల సంస్థకు మొత్తంలాభం 3,52 11,246 రూపాయలు వచ్చిందని ఆ సంస్థ వార్షిక నివేదికలో పేర్కొన్నారు. ఈవాళ న్యూఢిల్లీలో జరిగిన ఆ సంస్థ సర్వసభ్య సమావేశం యీ వార్షిక నివేదికను ఆమోదించింది.

18 కోట్ల రూపాయలతో సాగుతున్న సింధీ కంపెనీ విస్తరణ కార్యక్రమం దాదాపు పూర్తి అయినట్లేనని కూడా యీ నివేదికలో పేర్కొన్నారు.

సమీక్షా కాలంలో అమ్మోనియం సల్ఫేటు మొత్తం ఉత్పత్తి 3,32,031 టన్నులు, ఉత్పత్తి లక్ష్యం 3,30,000 టన్నులు, 1957 డిసెంబరులో ఎన్నడూ లేనంత ఎక్కువగా అంటే 32 891 టన్నులు సగటున రోజుకు 1.061 టన్నులచొప్పున అమ్మోనియంసల్ఫేటు ఉత్పత్తి అయింది.

సమీక్షా కాలంలో వివిధ రాష్ట్రాలకు పంపినఎరువుల మొత్తం 3,29,629 టన్నులు.

అఫ్గానిస్థానులో సోవియట్ అధ్యక్షునిపర్యటన

కాబుల్, అక్టో 2

యు. ఎస్. ఎస్. ఆర్. అధ్యక్షులు మార్షల్ వొరోషిలోవ్ ఇక్కడికి అధికార పర్యటనపై వచ్చారు. వీరికి అఫ్గాన్ రాజు జహీర్ షా ఇతర అఫ్గాన్ నాయకులు స్వాగతం చెప్పారు.

భారతీయ జన సంఘ కార్యదర్శి

హైద్రాబాదు, అక్టో 2

భారతీయ జనసంఘ ప్రధాన కార్యదర్శి పండిత్ దీనదయాళ్ ఉపాధ్యాయ శ్రీ జగన్నాథరావు జోషిగారలు హైద్రాబాదుకు అక్టోబర్ 7వ తేదీన వస్తున్నారు.

కాంగ్రెసు వాదులపై అత్యాచారం

ఖమ్మం, అక్టో 2

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కోటపున్నయ్య ఈ క్రింది విధంగా ప్రకటనచేస్తూ వున్నారు:

ఖమ్మం తాలూకా వెంకటాయిపాలెం గ్రామంలో గత నెల 28వ తేదీన తెల్లవారుజామున ఏ పాపము ఎరుగక నిద్రలేచి, కాలకృత్యములు తీర్చుకొనుటకు బయలుదేరినవారిని, పొలములో పనిచేసుకొనుటకు వెళ్ళువారిని, నిర్దాక్షిణ్యముగా మీదపడి, కమ్యూనిస్టులు దారుణముగా చిత్రవధ చేయడానికి పూనుకొని బలంగా వచ్చి హేనుమంది కాంగ్రెసువారిని గాయపరచినారు. ఇద్దరు ప్రమాదస్థితిలో వున్నారు మిగిలిన వ్యక్తులు గాయాలతో ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పార్టీ ప్రాబల్యాన్ని పెంచడానికి ఈరకమయిన దారుణమునకు పాల్పడిన కమ్యూనిస్టుల నేమనాలో తెలియడం లేదు ఎన్నికల మార్పుతో కూడుకున్న సిద్ధాంతాలన్నీ వ్యాపాలని వినిపించినప్పటికీ వారి పూర్వపు పద్ధతితోగాని, మనస్తత్వములో గాని, మార్పువచ్చినట్లు కనుపించదు కమ్యూనిస్టుల ఈ దారుణ హింసలను చుట్టుపట్ల గ్రామాలవారంతా తీవ్రంగా ఏవగించుకొంటున్నారు

ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి

నేడే బ్లడ్ బ్యాంకుకు ప్రారంభోత్సవం

హైద్రాబాదు, అక్టో 2

ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంకుకు అక్టోబర్ 3వ తేదీ సాయంత్రం 4-30 గంటలకు గవర్నర్ సదీమణి శ్రీమతి లలితా సచార్ ప్రారంభోత్సవం చేస్తారు.

రక్తం అవసరమైన సోదరీమణులకు నిరంతరం రక్తం లభ్యమయ్యేటట్లు ఈ "బ్లడ్ బ్యాంక్"కు ఉదారంగా రక్తాన్ని దానం చేయవలసిందిగా ప్రజలు, విద్యార్థులు కోరబడుతున్నారు.

లఘు పరిశ్రమలకు ఆర్థిక సహాయం

ప్రత్యేక బ్యాంకుకు

హైద్రాబాద్, అక్టోబర్ 2

సెప్టెంబరు 25వ తేదీన కోయిల్‌గూడా చేనేత సహకార పారిశ్రామిక సంఘం సాధారణ సమావేశం సందర్భంగా డిప్యూటీ స్పీకర్ శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీతో సహోధర్మాచార్య మంత్రి ఈ గ్రామం సందర్శించారు. చేనేత పారిశ్రామిక సంఘం తరపున మంత్రిగారికి స్వాగతపత్రం యిచ్చారు. తక్షణమే ఋణాలు మంజూరు చేయాలనీ, చేనేత పారిశ్రామికులకు కాలనీ కట్టించాలనీ అందులో విజ్ఞప్తి చేయబడింది మంత్రిగారు యీ సందర్భంలో ప్రసంగిస్తూ చేనేత సమస్యలు ప్రభుత్వానికి తుడ్డంగా తెలుసుననీ, చేతనైనంత సహాయం చేయటానికి ప్రభుత్వం సిద్ధంగా వుందని ప్రకటించారు. రంగులమిశ్రమం ఏజన్సీ కేంద్ర చేనేత పారిశ్రామిక సంఘానికి ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. కేంద్ర సంఘం న్యాయమైన ధరలకు రంగులను ప్రాథమిక సంఘాలకు అందిస్తుంది చేనేత మొదలగు లఘు పరిశ్రమలకు ఆర్థిక సహాయం చేయటానికి ప్రత్యేకంగా బ్యాంకులను ఏర్పాటు చేయాలనికూడా ప్రభుత్వం ఆలోచిస్తున్నదనీ మంత్రిగారు చెల్లడించారు

దురభ్యాసాలు మాని, తమ పరిశ్రమాభివృద్ధికి దీటుగా పనిచేయవలసిందనీ, దారిద్ర్య నిర్మూలన కృషిలో ప్రభుత్వానికి తోడ్పడవలసిందనీమంత్రిగారు విజ్ఞప్తిచేశారు.

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రసంగిస్తూ. తెలంగాణాలోని నిలువలను విడుదల చేయటానికి నూలుకొనటానికి యిటీవలనే ప్రభుత్వం 5 లక్షలు మంజూరు చేసిన విషయం గూర్చి చెప్పారు. దీనివల్ల చేనేత పారిశ్రామికుల సమస్యలు కొంతవరకు పరిష్కారం కాగలవని శ్రీ లక్ష్మణ్ పేర్కొన్నారు. చేనేత పారిశ్రామికులు పొదుపరితనం అలవరచుకోవాలనీ, తమ నిలువలను సొసైటీలో డిపాజిట్ చేసినానికి ఆర్థిక స్తోమతు చేకూర్చవలసిందనీ ఆయన కార్మికులకు విజ్ఞప్తిచేసి, యీ సంఘం నాలుగువేల నికరలాభం సంపాదించినందుకు నిర్వాహకులను అభినందించారు.

విద్యుత్తు ఉత్పత్తి, వినియోగం

జూన్ నెల వివరాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 2

1958 జూన్‌లో ఇండియాలోని 778 ప్రభుత్వ విద్యుదుత్పత్తి కేంద్రాలలో 10,091 లక్షల కిలోవాట్ గంటల విద్యుత్తు ఉత్పత్తి అయింది; అందులో 8,107 లక్షల కిలోవాట్ గంటల విద్యుత్తు వాడకందార్లకు విక్రయించబడింది.

1957 జూన్‌లో 8,961 లక్షల కిలోవాట్ గంటల విద్యుత్తు ఉత్పత్తి కాగా, 7,261 లక్షల కిలోవాట్ గంటలవిద్యుత్తు వాడకందార్లకువిక్రయించబడింది

1958 జూన్‌లో కొత్తగా నెలకొల్పబడిన సంస్థలు ఇవి:- ఆంధ్రప్రదేశ్‌లో మహబూబాబాద్‌లోను, బిహార్‌లో చాంద్‌చారీపర్దనునెలకొల్పబడిన రెండువిద్యుదుత్పత్తిసంస్థలు; ఘాట్సిలా, చాసోవా, లఖౌలి, ఉదయపూర్, భకన్‌గంజ్‌లలో నెలకొల్పిన 5 కొనుగోలు సంస్థలు.

ప్రిన్సెస్ ఏర్‌కండిషన్డు ఎంపోరియం

బేగం మెహిదీ నవాజ్ జంగ్‌చే ప్రారంభం

హైద్రాబాదు, అక్టో 2

ఆంధ్రప్రదేశ్ రాజధాని నగర మధ్యమున ఆబిడ్ రోడ్డులో ప్రిన్సెస్ ఎంపోరియమ్ (ఏకైక ఏర్‌కండిషన్డు సంస్థ) కు నేటిదయం పదిన్నర గంటలకు బేగం మెహిదీ నవాజ్ జంగ్‌చే ప్రారంభోత్సవం జరిగింది. ఈ సంస్థను శ్రీ కె. అసదుల్లాఖాన్ ఆర్. ఆర్ కామ్‌దారీలు సుమారు లక్షరూపాయల పెట్టుబడితో అతి నవీన పద్ధతులతో ఏర్పాటు చేస్తున్నారు ఈ షాపునందు ప్రతివారి నిత్యావసరములకు పనికివచ్చు అనేకములయిన గృహాలంకరణ సామగ్రి బహుమతుల నావలి టీలు పలురకముల వస్త్రాదైనవస్తువులు లభించును.

స్టాంపుల అమ్మకం

హైద్రాబాద్, అక్టోబర్ 2

స్టాంపు వెండర్లకూ, ప్రజలకు స్టాంపులు అమ్మే పనులను యింతకు ముందు పించను చెల్లింపు కార్యాలయం నిర్వహించేది. ది. 27-6-58 గల రెవిన్యూ శాఖ జి. ఓ. నెం. 1177 రు ననుసరించి 1958 సెప్టెంబర్ 29వ తేదీ నుండి యీ పని రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్‌కు అప్పగించబడింది మొజంజాహి రోడ్డులోగల యిన్‌స్పెక్టర్ జనరల్ కార్యాలయంలోనే యిక ముందు స్టాంపులు లభించగలవు.

ప్రపంచంలో 108 లక్షల మోటారు కార్లు

వాషింగ్‌టన్, అక్టో 2

మోటారు కార్ల అమ్మకం ప్రపంచం అంతటా పెరిగిపోయిందని అమెరికా వాణిజ్యశాఖ నివేదించింది. ఈ ఏడు జనవరి మొదటితేదీ నాటికి ప్రపంచంలో రిజిస్టరుఅయిన చిన్నకార్లు, ట్రక్కులు, బస్సులు మొదలయిన వాటి మొత్తం 10,80,12, 261 వరకూ ఉన్నవి. అంటే 1957 జనవరి మొదటి తేదీనాటికంటే 5 5 శాతం పై చిలుకు పెరిగింది. ఈ సంవత్సర ప్రారంభం నాటికి రిజిస్టరయిన మోటారు సైకిళ్ళసంఖ్యకూడా 1,69,53,512 వరకూ పెరిగిందనీ ఆ శాఖ ప్రకటించింది. అనేక దేశాలలో జీవనప్రమాణం పెరగటం, మన్నికయిన చిన్న కార్ల ఉత్పత్తి హెచ్చటం ఆ సంఖ్య మొత్తం అధికం కావటానికి ముఖ్యకారణాలని దానిలో తెలిపారు.

ఆంధ్రప్రదేశ్‌లో మెట్రిక్ పద్ధతి అమలు

హైద్రాబాద్, అక్టోబరు 2

అక్టోబరు 1 వ తేదీనుండి మెట్రిక్ పద్ధతిని అమలుపరిచే కార్యక్రమంలో ప్రథమ దశ ప్రారంభమవుతుంది. ఈ రోజునుండి జంటనగరాలలోనూ, వరంగల్లు, నిజామాబాద్, గుంటూరు, కృష్ణా, కర్నూలు, విశాఖపట్టణం, హైద్రాబాద్ జిల్లాలలోనూ, రాష్ట్రంలోని రెగ్యులేటెడ్ మార్కెట్లలోనూ మెట్రిక్ తూకాల వినియోగం చట్టరీత్యా చెలామణిలోకి వస్తుంది ఈ పద్ధతిని అనుసరించటం చాలా తేలికలోగడ అనుసరించిన పద్ధతులలో చేయవలసిన కష్టపు లెక్కలన్నీ దీని మూలంగా నివారించుకోవచ్చు. ప్రస్తుతం 143 పద్ధతులు అమలులో ఉన్నవి. ఒకచోట తూకంవేరొకచోట లేదు. ఒకచోట ఒక వస్తువును తూచే పద్ధతివేరు, ఇంకో వస్తువును తూచే పద్ధతి వేరుగా ఉంటుంది.

ఇటువంటి అయోమయ పరిస్థితి వల్ల మోసాలకు, దురలవాట్లకూ కావు కలుగుతుంది. కొందరు వర్తకులు తాము కొనేటప్పుడుపెద్దరాళ్ళు, అమ్మేటప్పుడు చిన్నరాళ్ళు ఉపయోగించటం కూడా కద్దు. మెట్రిక్ పద్ధతి అమలుపరచటంతో యీ అయోమయ పరిస్థితి అంతమవుతుంది. ఈ పద్ధతి క్రింద ముఖ్యంగా వాడుకలో ఉండే మూడు ప్రాథమిక యూనిట్లు తూకం 1 కిలోగ్రామ్ 1 శేరు 6 తులాలు లేక 2 పౌన్లు 3 ఔన్సులు. పొడవు మీటర్ 39 3/8 అంగుళాలు. కెపాసిటీ లిటర్ 1000 సి. సి. ఆయా ప్రదేశాలలో ఇంకా మూడేండ్లవరకు మెట్రిక్ పద్ధతితోపాటు ఇప్పటి పద్ధతులు కూడా అమల్లో ఉంటాయి.

.....

అనంతపురం జిల్లాలో అభివృద్ధి కార్యక్రమం

హైద్రాబాద్, అక్టోబర్ 2

ఈ మధ్య కంబదూరులో జరిగిన సమావేశంలో, జిల్లాకు ప్రాంతంలోని పంచాయతీ బోర్డు అధ్యక్షులందరూ పాల్గొని సమాజ వికాస కార్యక్రమాలను అమలుపరచుటలో అనుసరించే పద్ధతులలో తేవలసిన మార్పులను గురించి చర్చించారు. కుందుర్తి గ్రామస్తులు కమ్యూనిటీ కేంద్రానికి ఉచితంగా భవనం ఒకటి విశాలంగా ఇచ్చారు. బండమీదిపల్లి గ్రామస్తులు పాఠశాలకోసం రు 2,000 ల ఖరీదు చేసే భవనం ఇచ్చారు. సెప్టెంబరు 9 నుండి 16 వ తేదీవరకు కంబదూరులో కంపోస్టు శిక్షణ కేంద్రం నిర్వహించబడింది. 40 మంది గ్రామస్తులు శిక్షణ పొందారు. శిక్షణ కాలంలో ప్రత్యక్ష ప్రదర్శనలు కూడా నిర్వహించారు.

విదేశాల పర్యటన సృంతృప్తికరంగా ఉంది

ఢిల్లీకి తిరిగివచ్చిన ఆర్థిక మంత్రి

మురార్జీ వివరణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 2

ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ బ్రిటన్, కెనడా, అమెరికాలలో నెలరోజులు పర్యటించి నిన్న సాయంత్రం ఢిల్లీకి తిరిగివచ్చారు. ఆ దేశాలలోని వాతావరణం తనకు సంతృప్తిని కల్గించినదని పాలం విమానాశ్రయంలో ఆయన విలేఖరులకు చెప్పారు

మీ రాయబారం ఫలప్రదమైనదా? అని ప్రశ్నించగా తాను దేనినీ సేకరించడానికి వెళ్ళలేదనీ అందువలన ఆ ప్రశ్న ఉద్భవించదనీ అన్నారు అగ్రరాజ్యాలు చెనుకబడిన దేశాల అభివృద్ధికి తోడ్పడటం అవసరమని అంతా గుర్తించారన్నారు.

హోం మంత్రి పంత్ తదితర కేంద్ర మంత్రులు, బ్రిటిష్ హైకమిషనర్ తదితర ఉన్నతాధికారులు విమానాశ్రయంలో శ్రీ దేశాయ్‌ని కలుసుకొన్నారు.

బాల్కన్‌జి బారీ దినోత్సవం

హైద్రాబాద్, అక్టో 2

పబ్లిక్ గార్డెన్స్‌లో యీ ఉదయం గవర్నర్ సతీ శ్రీమతి లలితా సచార్ అధ్యక్షతన గాంధీ జయంతితోపాటు బాల్కన్‌జి బారీ దినోత్సవం కూడా జరుపబడింది, వివిధపాఠశాలలనుండి, వివిధ బాల సంఘాలనుండి వెయ్యిమందిపిల్లలు పాల్గొన్నారు.

శ్రీమతి సచార్ తన ప్రసంగంలో పిల్లలను క్రమబద్ధంగా శాస్త్రీయ పద్ధతులపై పెంచవలసిన అవశ్యకతను వివరించారు. గాంధీజీ దేశంకోసం కావించిన కృషిని త్యాగాలను ఇతరప్రముఖ నాయకుల జీవిత విశేషాలను ఆమె ప్రస్తావించి బాలబాలికలు గాంధీజీ బోధనలను అనుసరించి జీవితాన్ని మలచుకోవాలని ఉద్బోధించారు. పిల్లలు కష్టపడి పనిచేసే తత్వం అలవర్చుకోవాలనీ కర్మిష్ఠత, సచ్ఛీలురలవారుగా తయారుకావాలనీ ఆమె కోరారు. బాలల సంఘాలు ఎక్కువసంఖ్యలో ఏర్పాటు కావాలని ఆమె అన్నారు.

శ్రీమతి ప్రేమలతా గుప్త స్వాగతోపన్యాసమిస్తూ 1954లో ప్రధాని నెహ్రూ బాల్కన్‌జి బారీ సంస్థను ప్రారంభించారనీ అనేక కారణాల వల్ల యిన్నాళ్ళు సంస్థ సరిగా కృషి చేయజాలక పోయిందనీ తిరిగి దాన్ని పునరుద్ధరించాలన్న సంకల్పం కలిగిందనీ అన్నారు. శ్రీమతి సచార్ వంద రూపాయలు విరాళమిచ్చినట్లు మైక్రటించారు.

పిల్లలకు మిఠాయి పంచబడింది.

సహర్మతీఆశ్రమం, బంజారాహిల్స్ యూనిట్, బర్కత్‌పురా జానపద నృత్య విభాగాలకు వారివారి ప్రదర్శనలకయి ప్రత్యేక బహుమతు లివ్వబడ్డాయి.

శ్రీమతి భండారి కృతజ్ఞత లర్పించారు.

(ఎ. ఎస్. ఎస్.)

నేటి రాత్రి నేటి రాత్రి

ఏక గ్రీవముగా పొగడబడుచున్న అద్భుత చిత్రము.
మిర్మిలను కవ్వించి నవ్వించు కమ్మని చిత్రము.
గేవాకలర్ నృత్యములతో నిండిన

ఫిల్మ్ స్థాన్ వారి

హం భి- కుచ్- కమ్- నహీ

తా॥ అమిత, రంజన్, సుమిత్ర, మంజు, రాజ్‌కిషోర్, పి. కైలాస్.

దిల్‌షాద్ హైద్రాబాద్. & అజంతా సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు; 3-30, 6-30 & 9-30 గం॥

(CIMA) ఫిల్మ్ స్థాన్ రిలీజ్.

ఇంపైన 8 వ సంయుక్త వారం

ప్రతి కుటుంబము తప్పక చూచి తీరవలసిన చక్కని కథావస్తువు.

పుష్ప పిక్చర్స్ వారి

* ఘర్ సంసార్ *

తా॥ నర్గిస్, బాల్‌రాజ్ సహానీ, రాజేంద్రకుమార్, షమ్మి, బేబిదేవికా, జానీవాకర్.

నిర్మాత: ఎ. ఎ. నడియద్‌వాల. దర్శకత్వం: వి. యం. వ్యాస్. సంగీతం రవి.

అశోక్ హైద్రాబాద్. & మనోహర్ సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు: 3-15, 6-15, 9-30 గం॥

విజయ రిలీజ్.

(Trupix)

మహత్తరమైన 6 వ సంయుక్త వారము

ఆదర్శలోక్ సమర్పించు

"తీర్థయాత్ర"

(సతీ పూర్ణమాసి పవిత్ర గాథ)

తా॥ మహిపాల్, జైమాల, హీరాలాల్.

(ఇండియాలోని 300 పుణ్యస్థలాలు గేవాకలర్‌లో చూపబడును.

ప్యాలెస్ - హైద్రాబాద్.

నేడు 3 ఆటలు: 3-15, 6-15, 9-30 గం॥

(Trupix) (ప్రికాష్ పిక్చర్స్ విడుదల)

6 వ సంయుక్తవారము

ఇంపైన సంగీతము, అద్భుతమైన ఘట్టములుగల అసమాన చిత్రం

బిమల్‌రాయ్ పొడక్షన్స్

"మధుమతి"

తా: దిలీప్‌కుమార్ వైజయంతిమాల, జానీవాకర్, ప్రాణ్, జయంత్, తివారి, తరణ్‌బోస్

ప్యారడైజ్ సికింద్రాబాద్. & జమ్‌ఖుద్ హైద్రాబాద్.

నేడు 3 ఆటలు: 3-15, 6-15, 9-30 గం॥

రేడియో సిలోన్ నుండి నేడు ఉ॥ 9-15 గం॥ కథ, రికార్డులు వినండి.

రషీద్ మెహతా అండ్ కంపెని విడుదల.

విజయవంతమైన 9 వ వారము

దిన దిన ఖ్యాతినొందుచున్న అద్వితీయ చిత్రము, జంటనగరములలో ప్రేక్షకులచే పొగడబడుచున్నది.

బి. ఆర్. ఫిలిమ్స్ వారి

* సాధన *

తా: వైజయంతిమాల, సునీల్‌దత్, మన్‌మోహన్‌కృష్ణ మరియు రాధాకృష్ణ.

దీపక్ మహల్ హైద్రాబాదు.

నేడు 3 ఆటలు: 3-30, 6-30, మరియు 9-30 గం॥

మరియు రాజరాజేశ్వరి వరంగల్.

(Cima) ఆలిండియా ఫిలిమ్ కార్పొరేషన్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

భారతదేశము గర్వించగల స్త్రీ శక్తి, కీర్తి.
మీ కుటుంబములకు అద్భుతమయిన ఆకర్షణ.

పద్మినీ పిక్చర్స్ (మద్రాస్)

* సుహాగ్ *

(నృత్యములు గేవాకలర్‌లో గలవు)

తా॥ టి. రాజకుమారి, జమున, శివాజీ గణేశన్

లిబర్టి హైద్రాబాద్. (బషీర్‌బాగ్) & యాకుత్‌మహల్ హైద్రాబాదు. (యాకుత్ పుర)

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

(Cima) చిత్ర డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్

విజయవంతమైన 12 వ వారము

శ్రీ ప్రొడక్షన్స్

మంచి మనసుకు మంచి రోజులు

(తెలుగు)

తా॥ ఎన్. టి. రామారావు, రేలంగి, గిరిజ, రాజసులోచన.

సాగర్ హైద్రాబాదు. రాజేశ్వర్ సికింద్రాబాదు.

నేడు 3 ఆటలు; 3-30, 6-0, 9-30 గం॥

మరియు, మార్కండేయ - వరంగల్. రామాటాకీస్ - కొత్తగూడెం.

హనుమాన్ - రాయ్‌చూర్.

(CIMA) రాజశ్రీ పిక్చర్స్ రిలీజ్.

అస్పృశ్యతానివారణ

తోటపల్లిలో కార్మిక మంత్రి శ్రీ సంజీవయ్య ఉద్బోధ

తోటపల్లి, అక్టోబరు 2

కరీంనగరం జిల్లా పెద్దతోటపల్లిలో హరిజన సేవాసంఘ పక్షమున సంఘాధ్యక్షులు శ్రీ వి. వేంకటరామారావు అధ్యక్షతన గత నెల ఆఖరు వారంలో బహిరంగసభ జరిగినది. శ్రీ డి. సంజీవయ్య [కార్మిక, స్థానిక పరిపాలనామాత్యులు]కు సంఘ పక్షమున ఘనమైన స్వాగతమివ్వబడెను. సంఘ కార్యదర్శి శ్రీ టి. జానకిరామారావు మంత్రికి స్వాగతపత్రం సమర్పించారు.

మంత్రి శ్రీ రామోదరం సంజీవయ్య భూదాన గ్రామదాన ఉద్యమాలను వివరించారు. తదనంతరం అస్పృశ్యతా నివారణగూర్చి మాట్లాడుతూ హరిజనులు తమలో తాము విభేదాలు మానుకొని పరిశుభ్రంగా ఉండి వారిలో పరివర్తన కలిగించుకోవాలన్నారు. అగ్రజాతులకు చెందిన వారు కూడా అట్టడుగున పడివున్న హరిజనులకు ఆర్థికంగా, సాంఘికంగా, రాజకీయంగా తోడ్పడి అభివృద్ధికి తీసుకరావాలన్నారు.

సంఘాధ్యక్షుడు హరిజన సేవా సంఘ కార్యకలాపాలను వివరించారు.

ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ బద్దం ఎల్లారెడ్డి ప్రసంగిస్తూ ఆర్థిక సమానతకై హరిజనులు ఐక్య కంఠముతో పోరాడాలన్నారు.

శ్రీ బట్టి రాజారాం [ఎం. ఎల్. ఎ] మాట్లాడుతు హరిజనులు ఈ పదవకాశాన్ని వాడుకొనాలనియు శ్రీ సంజీవయ్యగారు సంఘానికి తోడ్పడాలనియు అన్నారు. శ్రీ యం. నరసింహారావు [జిల్లాబోర్డు సభ్యులు]మాట్లాడుతూ భూదాన ఉద్యమము ప్రత్యేకంగా హరిజనుల శ్రేయస్సుకై ఉద్దేశింప బడుతున్నదని అన్నారు. తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బి. రాములు తమ సంపూర్ణ సహకారమును తన సంస్థ పక్షమున నిచ్చెదమని ప్రకటించారు.

తదనంతరం శ్రీయుత కొండల్ రెడ్డి [ఎక్స్ ఎం. ఎల్. ఎ] శ్రీ జి. శ్రీరాములు [ఎక్స్ ఎం. ఎల్. ఎ] తమ సందేశముల నిచ్చినారు.

స్థానిక హరిజనులు బంచరాయి భూరజభూతా పరంపోగు భూములు తమకు పశాపై ఇప్పించ వలసిందనియు, పెద్దజాతుల వారితో భూస్వాములతో తమకెలాంటి ఇబ్బందులు కలుగుచున్నవో వివరిస్తూ వాటిని తొలగించాలని కోరుతూ మంత్రికి దరఖాస్తులు పెట్టుకున్నారు-

మంత్రి శ్రీ సంజీవయ్య యీ హరిజన సేవాసంఘమున గౌరవ సభ్యులుగా చేరారు-

తరువాత ఆయన స్థానిక హరిజన సంఘంచే నడుపబడుచున్న వయోజన రాత్రిపాఠశాలను, హరిజనుల శ్రమ చేతవృత్తులకొనివ బాపులును, సోషల్ సర్వీసు ఆఫీసర్ శ్రీ కిష్టారావు సహాయ సంపత్తితో జరిగిన కార్యక్రమాలను సందర్శించారు.

సంఘపక్షమున అతిథులకు అల్పాహార విందు జరిగినది.

నవంబరులో ప్రెంచి ఎన్నికలు

కొత్త రాజ్యాంగం ఆధారంగా

పారిస్, అక్టోబర్ 2

ఈ వారంలో ఆమోదింపబడిన నూతన రాజ్యాంగం ప్రకారం నవంబరు మూడోవారంలో మొట్టమొదటి సారిగా అసెంబ్లీ ఎన్నికలు జరిపించాలని గత రాత్రి ప్రెంచి మంత్రివర్గము నిర్ణయించింది

బహుశా 16 వ తేదీగాని 23వ తేదీగాని ఎన్నికలకై నిర్ణయింప బడవచ్చునట

తిరిగి వచ్చే మంగళవారంనాడు ప్రెంచి మంత్రివర్గం సమావేశమయి వివరాలను చర్చిస్తుంది.

ఎ.ఐ.సి.సి. సమావేశ సందర్భంగా

ప్రత్యేక సంచిక

హైదరాబాద్, అక్టో 2

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పిడతల రంగారెడ్డి ఈ నెల ఆఖరులో ఇక్కడ జరుగనున్న ఎ.ఐ.సి.సి సమావేశ సందర్భంగా ఒక ప్రత్యేకసంచికను ప్రచురించుటకు పథ్నాలుగురు సభ్యులతో ఒక కమిటీని ఏర్పరచారు.

ఆంధ్ర ఛేంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షులు శ్రీ వి. సోమయాజులు దీనికి అధ్యక్షులు, కమిటీమిగతా సభ్యులు:- అల్లూరి సత్యనారాయణ రాజు, పిడతల రంగారెడ్డి, ఎన్. సంజీవరెడ్డి, ఎస్.బి.పి.పట్టాభిరామారావు, వి.బి. రాజు, శ్రీ వి. నరసింగరావు, నవాబ్ మెహదీ నవాజ్ జంగ్, వార్త వెంకటేశ్వరరావు, ఎమ్. హరిశ్చంద్రప్రసాద్, వి. రామకృష్ణ, వి.ఎం. తెరుమానార్ చెట్టి, పి. బ్రహ్మయ్య, ఎన్. రామచంద్రారెడ్డి.

అయిదువందలపేజీల ఈ సంచికలో ఠాకూర్ తొలివలుకు, పట్టాభి సీతారామయ్య, డాక్టర్ రామారావు, ఎన్. సంజీవరెడ్డి, వి.బి. రాజు, పట్టాభి రామారావు, అల్లూరి సత్యనారాయణరాజు, ఎ. శాస్త్రీశ్వరరావు, పి. తిమ్మారెడ్డి, కళా వెంకటరావు ప్రొఫెసర్ రంగా, ఎస్ వి రామమూర్తి, డాక్టర్ బి.వి. రావ్, శ్రీ వి. నరసింగరావు ఇతర రాష్ట్ర మంత్రులు డాక్టర్ కె.ఎల్. రావు, ఎల్. వెంకట కృష్ణయ్యర్, ఎస్. చక్రవర్తి మున్నగువారి వ్యాసాలు ఉంటాయి.

ప్రకటన

ఇందుమూలమున సంబంధించిన వారందరకు తెలియజేయునదేమనగా మా కంపెనీ యొక్క సేల్స్ ప్రతినిధి శ్రీ ఆర్. కె. సేన్ ఉద్యోగము నుండి విరమించుకోనైనది కావున ఇకముందు వారితో ఏవిధమైన కంపెనీ వ్యవహారములు గాని జరిపే యెడల కంపెనీకి ఎట్టి బాధ్యతయు నుండదు.

హైదరాబాద్ కెమికల్ & ఫార్మస్యూటికల్ వర్క్సు లిమిటెడ్

ఇండస్ట్రియల్ ఏరియా, అజమాబాద్

హైదరాబాదు- (ఎ. పి.)

హైదరాబాద్-(ద)

1-10-1958

నేటి రాత్రి నేటి రాత్రి

శోభనాచల

"కీలుగుఱ్ఱం"

తారలు: నాగేశ్వరరావు, అంజలి, కన్నాంబ, రేలంగి తదితరులు.

మినర్వా - సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు: 2-30, 6-0, 9-30 గం॥

(CIMA)

నేడు 2-30 గంటలకు విడుదల

వినోద ప్రొడక్షన్స్

* మహాదేవి * (తెలుగు)

తా: సావిత్రి, ఎమ్. ఎన్. రాజ చంద్రబాబు.

రహత్ మహల్ ముషీరాబాద్.

నేడు 3 ఆటలు: 2-30, 6-0, మరియు 9-30 గం॥

మరియు భారత్ టాకీస్ భువనగిరి.

[Cima] పూర్తి విడుదల

ఉత్తమ పౌరాణిక చిత్రము

అశ్వరాజ్ వారి

* వినాయకచవితి * (తెలుగు)

తా॥ ఎన్. టి. రామారావు, జమున, కృష్ణకుమారి,

తదుపరి మార్పు: చిత్రా - సికిందరాబాద్.

(Cima) పూర్తి విడుదల.

లేఖావళి

మద్యపాన విసర్జన

ఆర్యా!

ప్రస్తుతమున మనదేశమున మద్యపాన విసర్జనావశ్యకతను నెవరును ప్రతిఘటించ జాలరు. స్వరాజ్య సంపాదన సాధించుటలో శ్రీ మహాత్మాజీచేపట్టిన ఆయుధములలో నిది యొకటి. ప్రభుత్వము యీ సమస్యను నెదుర్కొన సంశయించుచున్నటులా తోచెడి ని. ఇందుకు కారణము దీని యాచరణచే ప్రభుత్వాదాయము సంకుచితమయి ప్రజాబాహుళ్య శ్రేయస్సునకై వారు చేపట్టిన సమస్యలు పరిష్కరింప బడవను భీతియే. పదహారుకండు సంవత్సరముల నుండి మనము స్వాతంత్ర్యమును అనుభవించుచున్నాము. మద్యపాన నిర్మూలనకై చట్టము గానింపబడియు యావద్భారతమున మద్యపానము విరివిగా వ్యాపించి యుండుట విషాదకరము.

మద్యపానము గలిగించు నష్టములును, ఛానినదుపులో మంచుటకు చర్యకుగాను అపారమగు ధనవ్యయమగుట మన మాలోచించిన తరి,మద్యపాన యువద్రవములు వాటి లాభము లకన్న హెచ్చుగ నున్నటుల తోచకమానవు. వాస్తవముగ నే మంత్రి వర్యుడును, అందు ముఖ్యముగ మద్యపాన మంత్రి, మద్యపానమునకు విముఖుడయ్యును మద్యపానము నిరోధింప సాహసింపరు. అట్లు జేసినచో తనవోటాకే ప్రతిబంధకమగును. అయినను ప్రజలు మద్యపాన దాసులై అనితిపరులు గాకుండా జేయుట వారి కర్తవ్యమై యున్నది

ఖండించిన పనిని చేయ నిష్కర్షించుట మానవ స్వభావ సిద్ధమై యున్నది. జ్ఞాని యొకరు మృదువచనముల సర్వజ్ఞానియగు భగవంతుడు ఆ చామును నిషిద్ధ చెట్టుఫలమును దినవద్దని ఆజ్ఞాపింపనిచో సర్వత్ర వ్యాపకమగు పాపము దాని ప్రతిఫలమును మానవజాతి అనుభవించి యుండరని వాక్రుచ్చిరి. మద్యపాన నిషేధావలంబకులు యీ సమస్య వాస్తవభావార్థమును గ్రహించి మానవకోటిలో మితపాన సంఘములు కృషిచేయుచున్నటుల కృషి సలిపి దైన్యనాగరిక సంఘమున మద్యపాన యలవాటును దొలగించెదరు గాక!

ప్రథమమున కల్లు స్థానే "నీరా" అను అప్రమత్త పానీయమును కొలిది ప్రమాణమున కొర్రిశాలమువరకూ ప్రజలలో నమలు వరుచు టొకటి రెండవది సారాబట్టీలను తనిఖీయుద్యోగులచే శల్య పరీక్ష జేయించుట, అట్టి నిర్వాహణ లోపములున్న పక్షమున వాటిని నిర్మూలించుట లోపములకు బాధ్యులయినవారిని క్రమముగ శిక్షించుటయు, లోపములను కనిపెట్టిన వారిని ప్రోత్సహించుటయు యావశ్యకము. చలన చిత్రములు, వ్యాసములు, దీపపు ప్రదర్శనలు మొదలగు వాటిని ప్రోత్సహింపవలయును ఇంకను సమంజసమగు చర్యలు తీసికొని మద్యపానమును నిర్మూలింప ప్రజా ప్రభుత్వ బాధ్యతయై యున్నది.

సికింద్రాబాదు 25-9-1958 } ఇట్లు ఎస్. శ్యామరావ్

అగ్రరాజ్య విదేశాంగ మంత్రుల సమావేశం

అణ్వస్త్రప్రయోగనిషేధానికై రష్యా సూచన

మాస్కో, అక్టో 2

అణ్వస్త్ర ప్రయోగాలను నిలుపు చేసే విషయమై విదేశాంగ మంత్రుల స్థాయిలో అమెరికా, రష్యా, బ్రిటన్ దేశాలు సమావేశం జరుపాలని రష్యా ప్రతిపాదిస్తున్నట్లు గతరాత్రి టాస్ ప్రకటించింది.

.....

కార్పొరేషన్ బహిరంగసభ

వాయిదా

హైదరాబాద్, అక్టోబర్ 2

హైదరాబాదు నగరానికి మాస్టరు ప్లాను ప్రారంభోత్సవ సందర్భంగా అక్టోబరు 2వ తేదీన జరగవలసిన బహిరంగసభ వాయిదా పడినట్లు హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ ఒక ప్రకటన తెలియజేస్తున్నది.

నాగార్జున కళాశాల ప్రభుత్వ స్వాధీనం

హైదరాబాద్, అక్టోబర్ 2

కొన్ని మరతులకు లోబడి అక్టోబరు 1 వ తేదీనుండి నల్లగొండలోని నాగార్జున కళాశాల యాజమాన్యం స్వీకరించటానికి ప్రభుత్వం నిశ్చయించింది ఇకమీద యీ కళాశాలను "నాగార్జున ప్రభుత్వ కళాశాల" అని వ్యవహరిస్తారు.

ఇండియాలో వస్త్రోత్పత్తి

తలకు నగటున 16.2 గజాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 2

ఇండియాలో ఇప్పుడు తలకు సగటున 16.2 గజాల గుడ్డ లభ్యం అవుతోంది.

1957 లో వస్త్రోత్పత్తి 1948 లో కన్నా నూటికి 31 వంతులు పెరిగింది. 1948 లో 558 కోట్ల 50 లక్షల గజాల గుడ్డ ఉత్పత్తి కాగా, 1957 లో 784 కోట్ల 70 లక్షల గజాల గుడ్డ ఉత్పత్తి అయింది. ఈ సంవత్సరం మొదటి 6 నెలలలో 346 కోట్ల 70 లక్షల గజాల గుడ్డ తయారైంది.

ఈ సంవత్సరం ప్రథమార్థంలో 245 కోట్ల 10 లక్షల గజాల మిల్లు గుడ్డ, 85 కోట్ల 30 లక్షల గజాల చేనేత గుడ్డ, 15 కోట్ల 80 లక్షల గజాల మరమగ్గపు గుడ్డ ఉత్పత్తి అయాయి. 1957 లో మిల్లులలో 531 కోట్ల 70 లక్షల గజాల వస్త్రం, చేమగ్గాలపై 167 కోట్ల 80 లక్షల గజాల గుడ్డ మరమగ్గాలపై 30 కోట్ల గజాల గుడ్డ, 4 కోట్ల 90 లక్షల గజాల ఖద్దరు ఉత్పత్తి అయాయి.

1957 లో ఆయారంగాలలో 1948 లో కంటే ఉత్పత్తి చాలా హెచ్చింది. 1957 లో మిల్లు గుడ్డ ఉత్పత్తి నూటికి 29 వంతులు పైగాను చేనేత గుడ్డ ఉత్పత్తి నూటికి సుమారు 58 వంతులు పైగాను, మరమగ్గపు గుడ్డ ఉత్పత్తి నూటికి 54 వంతులు పైగాను పెరిగింది. కాగా 1957 లో ఖద్దరు ఉత్పత్తి 1948 నాటి ఉత్పత్తి కంటె 7 రెట్లు పెరిగింది.

మిల్లు బట్టల ఉత్పత్తి విషయంలో బొంబాయి దే అగ్రతాంబూలం. 1957 లో దేశం మొత్తంమీద 531 కోట్ల 70 లక్షల గజాల గుడ్డ ఉత్పత్తి కాగా, బొంబాయిలో సుమారు 358 కోట్ల 50 లక్షల గజాల గుడ్డ తయారైంది. ఈ ఏడు ప్రథమార్థంలో దేశం మొత్తంమీద 245 కోట్ల 10 లక్షల గజాల గుడ్డ ఉత్పత్తికాగా, బొంబాయిలో సుమారు 165 కోట్ల 80 లక్షల గజాల గుడ్డ తయారైంది. ఈ ఏడు ప్రథమార్థంలో ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 1 కోటి 50 లక్షల గజాల గుడ్డ తయారైంది.

.....

వరంగల్ జిల్లాలో 35 గ్రామ దవాఖానాలు

వరంగల్, అక్టో 2

డా॥ అబుల్ కలాం సిద్దీఖ్ (జిల్లా వైద్యశాఖాధికారి) మా విలేఖరితో మాట్లాడుతూ వరంగల్లు జిల్లాలో 35 గ్రామదవాఖానాలు నిర్మాణం చేయుటకు రాష్ట్రప్రభుత్వం మంజూరి ఇచ్చిందన్నారు. ఈ రూరల్ దవాఖానాలలో ఒక డాక్టర్ (ఆయుర్వేదిక్ గానీ లేక అలోపతిక్ గాని) ఒకకంపౌండర్, ఒక దాయీ మరియు ఒకస్వీపర్ ఉండగలరట గృహముమరియుమందులకొరకై దవాఖానాకు 1000 రూపాయల చొప్పున మంజూరు చేయవలసిందిగా జిల్లా గ్రామపంచాయతీ బోర్డులను కోరడం జరిగింది. కాని గ్రామాలలో వైద్యులు దొరకటం చాలా కష్టమైపోతున్నదంటూ ఎవరయినా ఆయుర్వేదంలోగాని లేక అలోపతికులో గాని సర్టిఫికెట్లు ఉన్నవారు వీటికొరకయి దరఖాస్తులు పెట్టుకొనవచ్చునని ఆయన అన్నారు. (స్వ వి.)

మహిళా కుటీర పరిశ్రమ సహకార సంఘము

కరీంనగరం, అక్టో 2

29-9-1958 సోమవారమునాడు శ్రీ కె. విశేశంగారి గృహమునందు డిప్యూటి రిజిస్ట్రార్ శ్రీ కృష్ణారావుగారి సమక్షమున మహిళా కుటీర పరిశ్రమ సహకార సంఘ ప్రథమ మహాసభ జరిగినది. చాలమంది మహిళలు హాజరు అయి సభను విజయవంతముగ జరిపిరి. కుమారి సరోజిని నివేదికను చదివెను. శ్రీ బి. రాములు, శ్రీ బి. వెంకట్రామారావుగార్లు ఉపన్యసించిరి దిగువ ప్రకారము నభ్యులు ఎన్నుకోబడిరి:

అధ్యక్షులు : ఆర్. నాగలక్ష్మమ్మగారు, ఉపాధ్యక్షులు : ఆర్. అన్నపూర్ణమ్మగారు, కార్యదర్శి : కె రమాబాయిగారు, మెంబర్లు : కె కమలమ్మగారు, యస్. శాంతమ్మగారు.

శ్రీమతి ఆర్. నాగలక్ష్మమ్మగారి కృతజ్ఞతా సమర్పణతో సభ ముగించనైనది.

చప్రాసీకి వీడ్కోలు ఊరేగింపు

గొంగులూరు, అక్టో 2

స్థానిక ప్రభుత్వ బాలుర ప్రాథమిక పాఠశాల చప్రాసీ షహబొద్దీన్ వేరే గ్రామమునకు తబాదిలా అయిన సందర్భంగా ఇక్కడి పాఠశాలకు ఆతడుచేసిన సేవపట్ల అభినందన పూర్వకంగా గ్రామపంచాయతీవిమితి గ్రామ పౌరులకలిసి సెప్టెంబరు 22వ తేదీనాడు ఊరేగింపు జరిపి వీడ్కోలు నిచ్చినారు.

రేడియో

హైద్రాబాద్- ఎ

శనివారం, అక్టోబర్ 4

405.5 మీ (740 కిలోసై)

ఉ॥ 6-50 సుప్రభాత్ (భ), 7-00 హైదరాబాద్ బి వరె, 8-00 హైదరాబాద్ బి వరె. 8-15హిం-వా 8-30 కర్ణాటక సంగీత శిక్షణ, 8-45 కార్యక్రమ వివరణ (ఉర్దూ), సుగమ్ సంగీత్(ఎ-భ), 9-00ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్ (భ), 1-00 హైదరాబాద్ బి వరె, 1-50 హైద్రాబాద్ బి వరె, 2-00శాస్త్రీయసంగీత్ (భ), 2-10 ఉ-వా, 2-20 శాస్త్రీయ సంగీత్, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 హైద్రాబాద్ బి వరె, 7-30 హైదరాబాద్ బి వరె, 7-45 హిందీలో ప్రసంగం. 7-55 బి రామ సంగీతము (భ), 8-00 హైదరాబాద్ బి వరె, 8-15 హైదరాబాద్ బి వరె, 8-30 రేడియో న్యూస్ రీల్, 8-40 బిరామసంగీతం, 9-45 సుగమ్ సంగీత్ 9-00 హైదరాబాద్ బి వరె, 9-15 ఉ-వా, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము రాధ-జయలక్ష్మి (ఢిల్లీ నుండి రిలే), 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు- బి.

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-50 హైదరాబాదు- ఎ వరె, 7-00 తె-వా. 7-15 కర్ణాటక సంగీతము, 7.45 హైదరాబాద్ ఎ వరె, 8-00 అం-వా, 8-15 లలిత్ సంగీత్, 8-30 హైదరాబాదు ఎ వరె, 9-00 ప్రసారసమాప్తి.

30 86 మీ (7920 కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాదు-ఎ వరె, 1-00 వనితావాణి (విజయవాడ నుండి రిలే), 1-30 ఫిల్మ్‌గీతాలు (భ) 1-50 తె-వా, 2-0) హైద్రాబాద్ ఎ వరె, 2-10 సుగమ్ సంగీత్, 2-20 హైదరాబాద్ ఎ వరె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.14 మీ (4988 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాదు- ఎ వరె 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, విశేషాలేమిటి? ఇంద్రజాలపు కంచె ప్రబోధగేయం, తెలుగుపాటలు:పంచాయతీ సమితులు ప్రసంగము,ఫిల్మ్‌గీతం (భ), జానపద గేయ శిక్షణ, ప్రకటనలు ధరలు, వాతావరణం, 7-00తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమములో శాంతిరామాయణం రూపకము. 7-30 పుస్తకసమీక్ష (విజయవాడనుండి రిలే), 7-40 లలిత్ సంగీత్ (భ), 8-00 ఆంగ్లప్రసంగం, 8-15 సంస్కృత కార్యక్రమము, 8-30హైద్రాబాద్ ఎ వరె 9-00 అం-వా, 9-15 వేణువు:నిలయ విద్వాంసుడు, 9-30 హైద్రాబాద్ ఎ వరె, 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసారతరంగిణి, 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 అధికార్ల నరసింగరావు, 7-45 హైద్రాబాద్‌నుండి రిలే, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 వనితావాణి, జీవులందరు ఒకటే పాట, యువతీసమస్యలు: వివాహము-చర్చ: పాల్గొనువారు: కె. రాజవిహారిదేవి, మేడూరి నిర్మల, పాదర్తిసుందరమ్మ. పెళ్ళికొడుకుపాటలతో కూర్చిన రూపకం, జాలివిహార్, మంగళం, 1-30 సుగమ్‌సంగీత్ (భ), 1-40 హిం-వా, 1-50తె-వా, 2-00 బొమ్మరిల్లు, రారండి, గాంధీ గాథ. పుట్టినరోజుపండుగరూపకం, మనపాట ఉత్తరాలపంచి, చిలుకపలుకులు, సెలవు 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము. 7-30 పుస్తకసమీక్ష, 7-40 ఎ ఐ ఆర్.వాద్యబృందము, 7-50 వార్తా ప్రదర్శిని, 8-00 "విశ్వవిద్యాలయాలకు", 8-15 ఆంధ్రదేశపు జానపద గీతాలు నిర్వహణ: వేటూరి శంకర శాస్త్రి. 8-30 రెడియో న్యూస్ రీల్, 8-40 అధికార్ల నరసింగరావు, 9-00 అం-వా, 9-15 ప్రకటింపబడును, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము (ఢిల్లీ నుండి రిలే), 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

.....

ఆంధ్రప్రదేశ్‌లో బంగాళాదుంపల పంట

హైదరాబాద్, అక్టోబర్ 2

1957-58 లో రాష్ట్రంలో యీ పైరు 1007 ఎకరాలలో వేశారు. ఆంధ్ర ప్రాంతంలో విస్తీర్ణం పెరిగింది. తెలంగాణాలో తగ్గింది. హైదరాబాద్ మెదక్ జిల్లాలలో యీ పంట చాలా కుళ్ళింది.

సర్వోదయోద్యమంలో విద్యార్థులు, మహిళల ప్రాధాన్యం

[మొదటిపేజీ తరువాయి]

సాధారణోన్నత పాఠశాల) అధ్యక్షతన మరొక సభ జరిగింది. శ్రీ డి. సంజీవయ్య ప్రారంభకులుగా నున్నారు. శ్రీయుతులు, ఎ పి ప్రభుదాసు (మిషన్ స్కూల్ హెడ్‌మాస్టర్). శర్మ (బహు, పా, కోన్నత పాఠశాల ఉపాధ్యాయులు), వగైరాలు ఉపన్యసించిరి.

తదనంతరం సంస్కృత అధ్యాపకులు సంస్కృత పరీక్షల నొసంగు విద్యార్థులకు ఉచితసేవ జేసివారని ప్రశంసిస్తూ శ్రీయుతులు అప్పలాచార్యులను, జి. సింగరాచార్యులను, మేడిచర్ల ఆంజనేయ శర్మను పరీక్షా కేంద్ర కార్యదర్శి శ్రీ బి. వెంకటరామారావు పరిచయం చేసినారు. తరువాత వారికి శ్రీ బి. రాములు (జిల్లా బ్యాకువర్డు క్లాస్ అధ్యక్షులు) మాతన ఉత్తరీయములు ఖద్దరు మాలలు ఇచ్చి సత్కరించినారు. తదనంతరం శ్రీ కె. చొక్కారావు [ఎం. ఎల్. ఎ] వక్తృత్వ పోటీలలో గెలుపొందిన వివిధ పాఠశాలల విద్యార్థులకు పుస్తకముల బహూకరించినారు

సంస్కృత విజయపత్రి బహూకరణ

కరీంనగరం ప్రభుత్వ బహుళార్థ సాధకోన్నత పాఠశాలలో శ్రీ అంజయ్య అధ్యక్షతన సెప్టెంబరు 22 వ జరిగిన సమావేశములో కరీంనగరం పరీక్షా కేంద్రములో ఉత్తీర్ణులైన (36) గురు సంస్కృత విద్యార్థులకు మంత్రి శ్రీ డి సంజీవయ్య విజయ పత్రములను అందజేసిరి. కొలది సంవత్సరములనుండి కరీంనగరంలో స్వాధ్యాయమండలి (ఖమ్మం జిల్లా పార్టీ - సూర్యాపేట జిల్లా)వారి సంస్కృత పరీక్షలు నడుపబడుచున్నవి. శ్రీయుతులు అప్పలాచార్యులు మాట్లాడుతూ ఈసారి తిరిగినుమారు 40 మంది అభ్యర్థులు రాబోవు పరీక్షలలో పాల్గొంటున్నారని ప్రకటించినారు. శ్రీ జి సింగరాచార్యులు మాట్లాడుతూ కరీంనగరంలో సంస్కృతపాఠశాల స్థాపనావశ్యకతమగూర్చి వివరించారు. శ్రీ అంజనేయమూర్తి సంస్కృత భాషా ప్రాశస్త్యమును గూర్చి వివరించారు. ప్రథమశ్రేణిలో ప్రప్రథములుగా ఉత్తీర్ణులైన విద్యార్థులగు శ్రీయుతులు విఠల్, టి కైలాసములకుస్వాధ్యాయ మండలివారిచ్చిన పుస్తకములు బహూకరించబడెను.

మహిళా సమాజంలో సర్వోదయ ప్రచారం

కరీంనగరం భారతీయ మహిళా సమాజ్ కార్యాలయములో కరీంనగరం పౌరసమితి పక్షమున గత 24వ తేదీనాడు సర్వోదయ మాసము సందర్భముగా మహిళల సమావేశముజరిపి సర్వోదయ సందేశము అందించబడింది. శ్రీమతి ఐజక్ ఈ సమావేశమునకు అధ్యక్షత వహించిరి. శ్రీమతి వాగలక్ష్మిదేవి ప్రారంభకురాలుగా నుండిరి. జిల్లా భూదాన కార్యకర్త శ్రీ వెంకటరామారావు మాట్లాడుతూ ఇంటింటా సర్వోదయ పాత్రల పెట్టించుటలో మహిళలు పూనుకోవాలన్నారు బాలబాలికలను భావి పౌరులుగా తయారుచేయటానికి తల్లులు పిల్లలచే సర్వోదయ పాత్రలో బియ్యం వేయించటములో నియమము పాటించాలని విజ్ఞప్తి చేశారు.

తదనంతరం శ్రీమతి వెంకట నర్సమ్మ మహిళ లందరూ పురుషులతోపాటు దేశ నిర్మాణములో భాగస్వాములు కావాలనియు మహిళల ఉద్యమము వెనకబడిన కారణములు వివరిస్తూ ఉపన్యసించారు. శ్రీమతి రాజీ వాతమ్మ కృతజ్ఞతా వందనములు సమర్పించారు.

సెప్టెంబరు 26 వ తేదీనాడు సాయంత్రం కరీంనగరం ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల ఆవరణలో శ్రీమతి శ్యాము ఏలు (ప్రధానోపాధ్యాయిని) అధ్యక్షతన సమావేశము జరిపి సర్వోదయ ప్రచారము కావించబడెను. శ్రీ టి. వెంకటరామారావుగారు మాట్లాడుతూ బాలికలు ఆత్మశక్తిని పెంపొందించుకొని అహింసను అలవరచుకొని తమ శీలాన్ని కాపాడుకునే అంతటి యోగ్యతను సంపాదించుకోవాలన్నారు. శ్రీమతి వెంకటనర్సమ్మ మాట్లాడుతూ మహిళలు, బాలికలు అందరూ సర్వోదయ పాత్ర కార్యక్రమాలను విజయవంతంచేయాలన్నారు. శ్రీమతి సుజనమ్మ మాట్లాడుతూ మహిళలు బాలికలు పాల్గొనినప్పుడే ఈ ఉద్యమము విజయవంతమవుతుందని కృతజ్ఞతా వందనములు తెలిపినారు.

"కె. యు. డబ్ల్యు"

డాడ్జ్ ట్రక్కులు

డీసెల్ లేక పెట్రోల్ ఇంజనులతో అమర్చబడినవి.

165" వీల్ బేస్, 18,500 పౌన్లు: గ్రాస్ వెహికల్ బరువు పేలోడ్ : 5 టన్నులు.



* సెమి ఫార్వర్డ్ కంట్రోల్.
* ప్రథమములో తక్కువ ధర.
* నడుపుటలో పొదుపు.
* నిర్వహించుట, సర్వీసు సులభము.
* అమ్మకము చేసిన తరువాత కూడా సర్వీసు చేయును.
* మార్కెట్‌లో చాలా తక్కువ డీసెల్ పవర్ ట్రక్కు.
* వాయిదాల అమ్మకపు పద్ధతి ఏర్పాటు చేయబడును.

సంప్రదించండి:

బాంబే సైకిల్ & మోటార్ ఏజన్సీ లిమిటెడ్.

గిన్‌వాల బిల్డింగ్స్,

మహాత్మాగాంధి రోడ్, సికింద్రాబాద్.

ఫోన్ నెం: 6891.

(Saba)

బహుమతుల సమస్య

పరిష్కరింప బడినది

* జన్మదినోత్సవ బహుమతులు.
* వివాహముల బహుమతులు.
* పారితోషిక ప్రదాన బహుమతులు.
* పార్టీ బహుమతులు.

మరియు

అన్ని శుభ సమయములకు అవసరమైన బహుమతులు.

ప్రిన్‌సెస్ ఎంపోరియమ్

ఏర్ కండిషన్డు.

ఆబిడ్‌రోడ్ - హైదరాబాద్ (ఎ.పి)

దసరా మరియు దీపావళికి

బెగుళూరు, బనారస్, గద్వాల, కంచి, ఇచాల్‌కరంజి మరియు పాపూర్‌ల ప్రత్యేక

నవీనమైన చీరెలు

జాకెట్ గుడ్డలు, చోలికనుములు, అన్నిరకముల చేనేత మరియు మిల్లు వస్త్రములకు దయచేయండి

నీలకంఠం బాలకిష్టయ్య

క్లాత్ మర్చంట్.

సుల్తాన్‌బజార్ (గోశి గేటువద్ద), హైదరాబాద్.

నవీనరకముల నూతన సాపు

(A. A)

Edited Printed andPublishedby N. NarothamReddy M. A. for the Golkonda Publication Ltd at theGolkonda Press Hyderabad (A.P.)